RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.
సంపుటి: 16 | సంచిక : 55 | శనివారం 6. 6. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకం
- సిద్దిపేట అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం
- ఢిల్లీ తరహా కాలుష్య దుస్థితి తెలంగాణకు రాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రాష్ట్రంలో సున్నా టాక్స్‌తో ఈవీ(ఎలక్ట్రిక్ వెహికల్) పాలసీ



పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని అర్బన్ ఆక్సిజన్ పార్క్‌లో సిద్దిపేట అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మొక్కలు నాటడమే కాకుండా, 'చెట్టు విలువ తెలుసా' అనే పోస్టర్‌ను ఆవిష్కరించి, అందరితో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఢిల్లీ తరహా కాలుష్య దుస్థితి తెలంగాణకు రాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రాష్ట్రంలో సున్నా టాక్స్‌తో ఈవీ(ఎలక్ట్రిక్ వెహికల్) పాలసీని తీసుకువచ్చారని తెలిపారు. మొక్కలు నాటడం కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, అందరి జీవితాల్లో భాగం కావాలన్నారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)



# వేల కోట్లు ఖర్చు.. ఫలితం శూన్యం

## పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేసి.. సాగు, తాగునీరు అందిస్తాం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- నార్లాపూర్ రిజర్వాయర్, ఎంఎల్‌కేఎల్‌ఐఎస్ లిఫ్ట్-1 పంప్ హౌస్ పనులను తనిఖీ
- వట్టెం రిజర్వాయర్‌కు సంబంధించిన ప్యాకేజీ-9, 10, 11 పనులపై సమీక్ష
- సీఎం, కుమ్మెరలోని పీఆర్ఎల్ఐఎస్ ప్యాకేజీ-8, స్టేజ్-3 పంప్ హౌస్ పనులపై కూడా ఆరా
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే 26 లక్షల ఎకరాలకు సాగునీరు
- భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి
- పాలమూరు జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి
- పాలమూరు ప్రాజెక్టు 90 శాతం పనులు బీఆర్ఎస్ హయాంలోనే

మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు పంప్ హౌస్‌ను సందర్శించిన సీఎం, అనంతరం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. నార్లాపూర్ రిజర్వాయర్, ఎంఎల్‌కేఎల్‌ఐఎస్ లిఫ్ట్-1 పంప్ హౌస్ పనులను తనిఖీ చేశారు. అలాగే వట్టెం రిజర్వాయర్‌కు సంబంధించిన ప్యాకేజీ-9, 10, 11 పనులపై సమీక్ష నిర్వహించారు. ఏరియల్ వ్యూ ద్వారా ఏదుల రిజర్వాయర్, పంప్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించిన సీఎం, కుమ్మెరలోని పీఆర్ఎల్ఐఎస్ ప్యాకేజీ-8, స్టేజ్-3 పంప్ హౌస్ పనులపై కూడా ఆరా తీశారు. ప్రాజెక్టుల పరిశీలన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో జూరాల ప్రాజెక్టు మినహా మిగతా అన్ని ప్రాజెక్టులు ఇంకా పూర్తికాకుండా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. భూసేకరణ పూర్తికాకుండానే ప్రాజెక్టులు పూర్తయ్యాయని కేసీఆర్ ఎలా భావించారో అర్థం కావడం లేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే 26 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని, అయితే రూ.27 వేల కోట్ల వ్యయంతో పంపులు, లిఫ్ట్ పనులు చేసినప్పటికీ ఒక్క ఎకరాకు కూడా నీరు అందించలేదని ఆరోపించారు

## ఆర్‌బీఐ వరుసగా 20వ సారి రెపో రేటు యథాతథం

- భారతీయ రిజర్వ్ బ్యాంక్ సామాన్య రుణగ్రహీతలకు, ఆర్థిక మార్కెట్లకు ఊరటనిస్తూ కీలక నిర్ణయం
- దేశంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడంతో పాటు ఆర్థిక వృద్ధిని స్థిరంగా కొనసాగించే లక్ష్యం
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా
- ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం వృద్ధి రేటు అంచనాలను ఆర్బీఐ తగ్గించింది
- జీడీపీ వృద్ధి అంచనాను 69.9 నుంచి 6.6 శాతానికి

## కామారెడ్డిలో విషాదం.. ఈతకు వెళ్లి ముగ్గురు మృతి

- పిట్లం మండలం బొల్లక్ పల్లి వద్ద మంజీరా నదిలోకి ఈతకు వెళ్లిన నలుగురు గల్లంతయ్యారు.
- ఈతగాళ్లతో నదిలో గాలింపు చర్యలు



## మేం అధికారంలో ఉన్నప్పుడు పేపర్ లీక్‌లు జరగలేదే?

- ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్
- భాజపా అధికారంలోకి రాగానే ఈ లీక్‌లు
- సమస్యల వల్ల 20మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్య

## రూ.1600 కోట్ల బొగ్గు కుంభకోణం

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కేటీఆర్ లేఖ

- సింగరేణిలో జరిగిన భారీ బొగ్గు కుంభకోణంపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని..
- స్టాక్ యార్డుల్లో ఉండాల్సిన బొగ్గును అప్పనంగా అమ్ముకున్నారని..
- వందల అక్రమాలు జరిగినా ఇంతవరకూ కేంద్రం ఎందుకు స్పందించలేదని..
- బొగ్గు అంటే తెలంగాణ ప్రజల ఆస్తి అని, అలాంటి ఆస్తిని దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం



## మలేషియాకు కేటీఆర్.. ఘన స్వాగతం పలికిన ఎన్నారైలు



## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో తెలంగాణ జల హక్కులకు తీవ్ర ప్రమాదం

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఫ్లోర్ డిప్యూటీ లీడర్ హరీశ్ రావు
- ఎత్తిపోతల పంపుల నిర్వహణ విషయంలో 07-04-2026 నాడు లేఖ రూపంలో బీఆర్ఎస్ చేసిన హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని
- కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ కనిష్ట స్థాయికి పడిపోయిందని ఆవేదన
- ఏపీ 74 శాతం వినియోగిస్తే, తెలంగాణ 25 శాతానికే పరిమితమైందని
- లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్



## రాజ్యసభ అభ్యర్థిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నామినేషన్

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరోసారి రాజ్యసభ బరిలోకి దిగారు. కర్ణాటక రాష్ట్రం నుంచి రాజ్యసభ స్థానానికి ఆయన తన నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో అత్యంత సీనియర్ నేత అయిన ఖర్గే, ప్రస్తుతం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న సంఖ్యా బలం ఆధారంగా మల్లికార్జున ఖర్గే ఎన్నిక ఏకగ్రీవం కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. జాతీయ రాజకీయాల్లో, ముఖ్యంగా పార్లమెంట్ లో విపక్షాల గళాన్ని బలంగా వినిపించడంలో ఖర్గే పాత్ర ఎంతో కీలకం.



## పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**

**మంచిర్యాల,జూన్ 05 (తెలంగాణ వాణి):**



పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, ఎ పి ఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, అధికారులతో కలిసి హాజరై స్వచ్ఛ గ్రామం- సురక్షిత జలవాయు పథకంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్రత్యామ్నాయమైన పర్యావరణహిత వస్తువులను వినియోగించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవాలని తెలిపారు. చెట్లు నాటడమే కాకుండా నీటిని పొదుపుగా వినియోగించాలని, ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలో ఇంకేలా కృషి చేయాలని, ప్లాస్టిక్ కవర్లు, సంచులు, బాటిళ్లు వినియోగించడం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్‌కు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం




**రామకృష్ణాపూర్, జూన్ 05 (తెలంగాణ వాణి):**
రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ, సుస్థిరతకు చేసిన విశేష కృషిని గుర్తించిన తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్ర ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డు 2026 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా హాస్పిటల్ కు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం దక్కిందని ఏరియా హాస్పిటల్ డివైసీఎంఓ, అడ్మిన్ ఎం.మధు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా హాస్పిటల్ ప్రభుత్వ రంగ ఆసుపత్రుల విభాగంలో హెల్త్ కేర్ , క్లీన్లినెస్, ఎకో ఫ్రెండ్లీ విభాగాలలో పర్యావరణ పనితీరుతో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.హెల్త్ కేర్, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నియంత్రణ, హాస్పటల్ పరిసరాల అభివృద్ధి,పర్యావరణ హిత చర్యలను సమర్థవంతంగా అమలు చేసినందుకు ఈ అవార్డు లభించింది ఆయన తెలియజేశారు. భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆదర్శవంతమైన సేవలు అందిస్తామని తెలియజేశారు. హాస్పిటల్ అభివృద్ధికి సహకరించిన అధికారులు, హాస్పిటల్ వైద్యులు, నర్సింగ్,పారామెడికల్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామ సభ

**నాగిరెడ్డిపేట మండలం జూన్ 5:( తెలంగాణ వాణి ప్రతినిధి)**



నాగిరెడ్డిపల్లి మండలంలోని గోపాల్పేట గ్రామపంచాయతీ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామ సభను నిర్వహించారు . ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించడం హెల్త్ , ఎలక్ట్రికల్ ,ఫారెస్ట్ మరియు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా అధికారులు మాట్లాడుతూ..... పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి, పచ్చదనం పెంచాలి . ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కల్పించారు . ఇంకుడు గుంతలు తవ్వడం ద్వారా భూగర్భ జలమట్టం పెరిగి ముందు తరాలవారికి సమృద్ధిగా అందించేలా తోడ్పడాలని తెలిపారు . నీటిని పొదుపుగా వాడాలని సూచించారు . సోలార్ విద్యుత్ వినియోగంపై గ్రామ సభ నందు అవగాహన కల్పించారు . అనంతరం గ్రామసభ నుండి పాల్గొన్న సభ్యులతో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గోపాల్పేట గ్రామం సర్పంచ్ రాఘవపల్లి వంశీకృష్ణ గౌడ్ , గ్రామ కార్యదర్శి ఎండి సలీం , వివిధ శాఖల అధికారులు ,అనధికారులు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో చోటు సంపాదించిన విద్యార్థిని దేవోల్ల జోయ్ అభిగేల్

**ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్**



**నిర్మల్, జూన్ 05 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
'హాలెల్ మ్యూజిక్ స్కూల్' గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన శుభసందర్భంగా జిల్లాకు చెందిన విద్యార్థిని దేవోల్ల జోయ్ అభిగేల్ ను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శనివారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లోఅభిందించారు. మే 29న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి విప్లరి ఆడిటోరియంలో "గిన్నిస్ అచీవర్స్ మీట్" అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ అంతర్జాతీయ రికార్డుకు సంబంధించిన ప్రధాన కార్యక్రమం ఫిబ్రవరి 02 న హైదరాబాద్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా 22 దేశాల నుండి దాదాపు రెండువేల మంది కీబోర్డ్ వాయిద్యకారులు పాల్గొని, ఒక గంట పాటు కీబోర్డ్ ఆగకుండా వాయించి సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 777 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రత్యేకంగా ఎంపిక చేశారు. వారిలో జిల్లాకి చెందిన దేవోల్ల జోయ్ అభిగేల్ ఉన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థిని భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధించి జిల్లా పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు. తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఓపెన్‌కాస్ట్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**టేకులపల్లి, జూన్ 05 (తెలంగాణ వాణి)**
కోయగూడెం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్ (కేఓసీ)లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.కేఓసీ మేనేజర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్గక్రమంలో భాగంగా ముందుగా గని అధికారులు, ఉద్యోగులు కాంట్రాక్టు కార్మికులు అందరూ కలిసి పర్యావరణ పరిరక్షణ, రక్షణ ప్రతిజ్ఞ చేశారు.కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పిలుపులో భాగంగా"ఏక్ పేడ్ మా కే నామ్"అనే నినాదంతో సింగరేణి వ్యాప్తంగా ఈ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాబోయే తరాలకు కాలుష్య రహిత, పర్యావరణ అనుకూల సమాజాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు."మన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని కాపాడటంలో భాగంగా పరిసరాలతో పాటు మన మనసులను కూడా శుద్ధి చేసుకోవాలి.నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకానికి



సాధ్యమైనంత దూరంగా ఉండాలి"అని పిలుపునిచ్చారు. మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం,"పెట్రోల్--డీజిల్ వాహనాలకు ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని అదుపు చేయవచ్చని సూచించారు.సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల తవ్వకాల వల్ల ప్రభావితమైన ప్రాంతాల్లో తిరిగి పెద్ద ఎత్తున మొక్కలు నాటి,వాటిని దట్టమైన అడవులుగా (గ్రీన్ బెల్ట్) అభివృద్ధి చేస్తున్నామని,ప్రకృతి పరిరక్షణ,కార్బన్ ఉద్గారాల తగ్గింపులో సింగరేణి సంస్థ దేశంలోనే విశేష కృషి చేస్తోందని జీఎం గర్వంగా పేర్కొన్నారు.పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 7వ తేదీన కోయగూడెం ఓ.సి.ఉద్యోగులకు పర్యావరణ అంశాలపై వ్యాసరచన,క్విజ్,మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు.ఈ వేడుకల్లో ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి,ఏరియా ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ సతీష్ కుమార్,కేఓసీ పర్యావరణ అధికారి నరసింహారావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్.అశోక్,గుర్తింపు సంఘం ప్రతినిధులు బి.బాలాజీ, హరి సింగ్,ప్రాతినిధ్య సంఘం నాయకులు బి.నాగేశ్వర రావు, సత్యనారాయణలతో పాటు పెద్ద సంఖ్యలో అధికారులు ,సిబ్బంది,కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

**కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎంపికైన సుందర్ రెడ్డిని అభినందించిన కొత్వాల**

**పాల్వంచ, జూన్ 05 (తెలంగాణ వాణి)**
కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయేలా కార్యకర్తలను సమీకరించాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల కాంగ్రెస్ కు నూతనంగా అధ్యక్షునిగా ఎంపికైన గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డిని కొత్వాల అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నూతన అధ్యక్షులు పాల్వంచ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మండలంలోని 36 పంచాయతీల్లో పర్యటించి, పార్టీ సర్పంచులతో, నాయకులతో, కార్యకర్తలతో సమన్వయంతో పని చేయాలనీ కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## బొమ్మ,పొన్నంలతో కవ్వంపల్లి భేటీ

**తిమ్మాపూర్ జూన్ 05 (తెలంగాణ వాణి)**
ఎల్ఎండి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు డు,ఎమ్మెల్సీ బి.మహేష్‌కుమార్ గౌడ్,రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ సంద ర్శించారు.పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కరీంనగర్ జిల్లా కేంద్రానికి శుక్రవారం వెళుతూ మార్గ మధ్యలో ఎల్ ఎం డి లోని క్యాంపు కార్యాలయానికి విచ్చేశారు.ఈ సందర్భంగా వారికి టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సాదరంగా ఆహ్వానం పలుకుతూ శాలు వాలతో సన్మానించారు. అనంతరం వారితో డాక్టర్ కవ్వంపల్లి కొద్దిసేపు భేటీ అయ్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,మాజీ ఎమ్మె ల్యేలు ఆరెపల్లి మోహన్, కొండూరి సత్యనారాయణ గౌడ్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,హుజు రాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు,జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పార్టీ నాయకులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, బండారి రమేష్,మోరపల్లి రమణారెడ్డి,గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్,ఆకారపు భాస్కర్ రెడ్డి,పడాల రాహుల్, కర్ర ప్రసన్న రెడ్డి, పులి ఆంజనేయులుబండారి తిరుపతి, ఎం.జీవనజ్యోతి, కర్ర రాజశేఖర్,ఆరెపల్లి రాజేందర్,నగేష్ ముదిరాజ్, ప్యాట రమేష్, ఆకుల ప్రకాష్, రహమత్, తాజ్, మడుపు మోహన్, అంజనీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఫారెస్ట ను టూరిస్ట్ హబ్‌గా రూపొందించాలన కలెక్టర్ ప్రతిమ సింగ్

- జిల్లావ్యాప్తంగా గ్రీన్ యాక్షన్ ప్లాన్ తయారీకి
- ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్

**మెదక్, జూన్ 05 (తెలంగాణ వాణి)**
99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామం వన్ యోజన అటవీ పార్కు నందు నిర్వహించిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్). హైదరాబాదు నుండి రత్నాకర్, డి ఎఫ్ ఓ జోజి, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వేణు, సంబంధిత ఎఫ్ ఆర్ ఓ ,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, యాదగిరి, శర్మ రాజశేఖర్ సర్పంచ్ యాదగిరి, ఉపసర్పంచ్ ప్రసాద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు.అనంతరం అటవీ శాఖ ఏర్పాటు పర్యావరణ పరిరక్షణపై జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రకారం జిల్లాలో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఏక్ పెడ్ మా కే నామ్' ప్రతి భారతీయుడిని తమ తల్లి మరియు భూమాత గౌరవార్థం ఒక మొక్కను నాటమని ప్రోత్సహించే ఒక హృదయపూర్వక దేశవ్యాప్త పర్యావరణ ఉద్యమం. అన్నారు. ఇది మాతృత్వంలోని పోషణ స్ఫూర్తిని, ప్రకృతి యొక్క జీవనాధార శక్తితో అనుసంధానించి, మరింత పచ్చని గ్రహాన్ని పెంపొందుతుంది అన్నారు.మొక్కలు నాటుతున్నప్పుడు, మీ అమ్మ ప్రేమను, త్యాగాలను గౌరవించడానికి ఒక్క క్షణం కేటాయించాలని హితవు పలికారు. మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారాల అనే నినాదంతో ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద ఒక మొక్క నాటినీ సంరక్షించి భవిష్యత్తులో వృక్షాలుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. అటవీ సంపద సంరక్షణ, జీవ వైవిధ్యం పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణకు సంబంధించి అంశాలపై విద్యార్థి దశ నుండే తెలుసుకోవాలన్నారు. జిల్లాలో 24% అటవీ సంపద ఉందని ,జిల్లాలో నర్సాపూర్, వడియారం, పరికిబండ, మనోరాబాద్ అర్బన్ ఫారెస్ట్ పార్కులను



హైలెట్ చేయడం జరుగుతుందన్నారు.ఈ ప్రాంతంలో ఉన్న ఫారెస్ట్ కు పిల్లలకు ప్రత్యేక టూర్ అరేంజ్ చేసి వారందరికీ జిల్లాలో అటవీ సంపద ఫారెస్ట్ పార్కులు మొక్కల వల్ల భావితరాలకు ఉపయోగం సంబంధిత విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో అటవీ సంపదను పరిరక్షించడంలో అటవీశాఖ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. భవిష్యత్ తరాలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేలా అడవులను సంరక్షించేందుకు ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నారని వివరించారు. జిల్లాస్థాయి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా అర్బన్ ఫారెస్ట్ పార్కుల పర్యాటకులకు ప్రాచుర్యం పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నామని వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రత్నాక జోహారీ మాట్లాడుతూ.. జిల్లాలో వరల్డ్ ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని మానవాళి మనుగడకు చెట్లే ప్రతిరూపంగా ఉంటాయన్నారు విశాఖపట్నంలో సునామీ ఏర్పడినప్పుడు చెట్లు ఉన్న ప్రాంతాలలో దాని యొక్క తాకిడి చాలా తక్కువ మొత్తంలో ఉన్నది అంటే చెట్ల యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవాలన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ అటవీ శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు జిల్లా అధికారులు , ప్రజా ప్రతినిధులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో నకిలీ పత్తి విత్తనాల నిందితుల అరెస్ట్



**మందమర్రి, జూన్ 05 (తెలంగాణ వాణి విలేకరి)**
మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్స రమేష్ ప్రత్యేక పర్యవేక్షణ లో నకిలీ విత్తనాల విక్రయదా రులపై మందమర్రి పోలీ సులు, వ్యవసాయ శాఖ అధికారులు ఉమ్మడిగా మెరుపు దాడి నిర్వహించి నకిలీ పత్తి విత్తనాల ముఠా గుట్టురట్టు చేశారు. అమాయక రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న ఇద్దరు నేరస్థులను పట్టుకుని, వారి నుండి సుమారు 30 కిలోల నకిలీ పత్తి విత్తనాలు రవాణాకు ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నారు.సి ఐ పర్స రమేష్ కథనం ప్రకారం మందమర్రి పరిధిలోని రామన్ కాలనీ బ్రిడ్జ్ సమీపంలో నకిలీ విత్తనా ల రవాణా జరుగుతోందనే నమ్మదగిన సమాచారం తో శుక్రవారం మందమర్రి పోలీసులు, వ్యవసాయ అధికారి కలిసి సంయు క్తంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పదంగా వచ్చిన ఒక స్విఫ్ట్ డిజైర్ కారు (నెంబర్: టి ఎస్ 19 ఎచ్ 5554 ను ఆపి తనిఖీ చేయగా, ఎలాంటి రశీదులు, పర్మిట్లు లేని సుమారు 30 కిలోల నకిలీ పత్తి విత్తనాలు లభ్యమ య్యాయని తెలిపారు.పట్టుబడిన వారిలో మహమ్మద్ సాహెబ్ జానీ శ్రీపతి నగర్,మహమ్మద్ అఫ్రోజ్ శ్రీపతి నగర్ ఉన్నట్లు తెలిపారు.నిందితులు సులభంగా ఎక్కువ డబ్బు సంపా దించాలనే దురాశతో, బైంసాకు చెందిన అబ్దుల్ రజాక్ వద్ద కిలో వెయ్యి చొప్పున ఈ నకిలీ పత్తి విత్తనాలను కొనుగోలు చేశారని వాటిని మంద మర్రి ప్రాంతానికి తీసుకు వచ్చి, ఇక్కడి చుట్టుప క్కల గ్రామాల్లోని అమా యక రైతులకు ఒక్కో కిలో రూ. 2500 చొప్పున విక్రయించి భారీగా లాభా లు గడపాలని ప్లాన్ చేసినట్లు తెలిపారు. రైతులకు నమ్మకం కలిగించేందుకు బ్రాండెడ్ కంపెనీల నకిలీ సంచు లను వాడుతూ మోసానికి పాల్పడుతున్నారని తెలిపారు.నేరస్తులను పట్టుకోవడంలో చొరవ చూపిన మందమర్రి ఎస్సై జి. నరేష్, కానిస్టేబుల్ రాకేష్, చైతన్య లను మందమర్రి సిఐ ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం వేడుకలు

**ఏక్ పెడ్ మాకే నామ్ పే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు**

**మెదక్, జూన్ 05:(తెలంగాణ వాణీ ప్రతినిధి)**
అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని, 'ఏక్ పెడ్ మాకే నామ్ పే' (తల్లి పేరు మీద ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ......ప్రతి బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు తప్పనిసరిగా 'ఏక్ పెడ్ మాకే నామ్ పే'లో భాగంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, జూన్ 10వ తేదీ నాటికి 12 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ సమతుల్యత కోసం త్వరలోనే మెదక్ - ఎల్కతుర్తి జాతీయ రహదారికి ఇరువైపులా భారీ ఎత్తున మొక్కలు



నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎంపీ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఈర్ల రజిత్ రెడ్డి, సంఘసాని సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, కార్యదర్శి కల్కి నాగరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, పబ్బా సత్యనారాయణ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఎల్.ఎన్. రెడ్డి, పట్టణాధ్యక్షులు నాయిని ప్రసాద్, సర్పంచ్ బెండవీణ, కౌన్సిలర్ అఖిల భరత్, మండల అధ్యక్షులు సంతోష్ చారి, శ్రీనివాస్, హరీష్ తదితర సీనియర్ నాయకులు, జిల్లా శాఖ పదాధికారులు పాల్గొన్నారు.

## నిందితులకు శిక్ష పడేలా చేయడంలో కోర్టు డ్యూటీ అధికారుల పాత్ర కీలకం

**స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ తో సమావేశం**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం, జూన్ 05 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు డ్యూటీ అధికారులకు కేసుల పట్ల పూర్తి అవగాహన స్టేషన్ హౌస్ ఆఫీసర్లు కల్పించాలని సూచనలు చేశారు. బాధితులకు న్యాయం జరిగే విధంగా సమగ్రంగా కేసులను పర్యవేక్షించాలని ఆదేశాలను జారీ చేశారు. సమన్స్, వారెంట్ల జారీలో జాప్యం లేకుండా సకాలంలో సాక్షులకు, నిందితులకు అందజేయాలని సూచించారు. కోర్టులో విచారణ నడిచే సమయంలో సాక్షులు



తప్పనిసరిగా హాజరయ్యేలా చూసుకోవాలని, సాక్షులకు కేసు వివరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. కేసులకు సంబంధించిన సీజ్ చేసిన ప్రాపర్టీని ఎప్పటికప్పుడు కోర్టులో హాజరు పరచాలి అని సూచనలు చేశారు.కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ, నేరస్తులకు శిక్ష పడే విధంగా కేసుల పరిష్కారంలో కృషి చేస్తూ బాధితులకు న్యాయం చేకూర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, కోర్టు లైజరింగ్ ఆఫీసర్, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామసభ నిర్వహణ

**పర్యావరణ పరిరక్షణపై గ్రామ ప్రజలకు అవగాహన**



**ఎల్లారెడ్డి, జూన్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని నాగిరెడ్డిపేట మండలం బొల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బద్దిగారి ప్రభు గౌడ్ అధ్యక్షతన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల సంరక్షణ, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డమీది స్వరూప, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దేశ సేవలో యువతే స్ఫూర్తి: విట్టల్ రెడ్డి



**నిర్మల్ - భైంసా:జూన్ 05 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
దేశ రక్షణలో భాగస్వాములవుతూ అగ్నివీర్‌లో ఉద్యోగాలు సాధించిన భైంసా పట్టణానికి చెందిన ఐదుగురు యువకులను ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఆకాష్, కార్తీక్,వంశీ,మణికంఠ,రోహన్‌లు అగ్నివీర్‌లో ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. యువకులను దేశ సేవకు సిద్ధం చేయడంలో విశేష కృషి చేసిన ఐక్యత సేవా సమితి అధ్యక్షుడు యోగేష్‌ను కూడా సన్మానించారు. యువత దేశ భక్తితో ముందుకు సాగి మరెందరికో ఆదర్శంగా నిలవాలని విట్టల్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ తోటరాము, సూర్యనారాయణ,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ



**జగిత్యాల: జూన్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత అని, ప్రకృతిని కాపాడుకోవడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించగలమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల క్షీణత వంటి సమస్యలకు చెట్ల పెంపకం ఒక ప్రధాన పరిష్కార మార్గమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దడం కూడా అంతే ముఖ్యమని ఎస్పీ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చేపట్టే కార్యక్రమాలు సమాజంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. పోలీసు శాఖ కూడా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ వివిధ సందర్భాల్లో మొక్కల నాటే కార్యక్రమాలు చేపడుతోందన్నారు. పచ్చని పర్యావరణం, స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవన విధానం కోసం ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు ఎస్.ఐలు సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

## తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కోఆర్డినేటర్‌గా అస్మా ఎన్నిక

**జహీరాబాద్/టౌన్: జూన్ 05(తెలంగాణ వాణి ప్రతినిధి)**



అస్మా క్షేత్రస్థాయి ప్రజలతో బలమైన సంబంధాలున్న చురుకైన కాంగ్రెస్ కార్యకర్తగా పేరు పొందారు. ఆమె నిబద్ధత, కార్యనిర్వహణ నైపుణ్యాలను పరిగణనలోకి తీసుకుని, జహీరాబాద్ అసెంబ్లీలో క్రైస్తవ మైనారిటీ సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేసే బాధ్యతను ఛైర్మన్ దీపక్ జాన్ ఆమెకు అప్పగించారు. కోఆర్డినేటర్‌గా, అస్మా క్రైస్తవ మైనారిటీని బలోపేతం చేయడానికి, ప్రతి చర్చి నిర్మాణాల పురోగతి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి క్రైస్తవ కార్పొరేషన్ పథకాలపై అవగాహన కల్పించడం,రుణ దరఖాస్తులపై క్రైస్తవ సమాజ సభ్యులకు మార్గనిర్దేశం చేయడం,అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సకాలంలో సహాయం అందేలా చూడటంపై దృష్టి సారించాలని అన్నారు.నా పై నమ్మకంతో,ఈ అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి,ఉప ముఖ్యమంత్రి కి,మైనారిటీ వ్యవహారాల మంత్రి కి,క్రైస్తవ మైనారిటీ ఛైర్మన్ కి, స్థానిక నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# గీతంలో క్వాంటం సాంకేతికతపై పరిశోధన

- జేఆర్ఎఫ్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం
- ఈనెల 12లోగా దరఖాస్తులు సమర్పించాలి
- డీఎస్టీ నిధులతో రూ.45.43 లక్షల ప్రాజెక్టు

**పటాన్‌చెరు, జూన్ 5 (తెలంగాణ వాణి రిపోర్టర్):**
హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం క్వాంటం సాంకేతికతల అభివృద్ధికి సంబంధించిన పరిశోధన ప్రాజెక్టును చేపట్టింది. భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక శాఖ (డీఎస్టీ) నిధులతో నిర్వహిస్తున్న ఈ ప్రాజెక్టులో జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు విశ్వవిద్యాలయం వెల్లడించింది. ఈ పరిశోధనను ఐఐటీ బొంబాయి, ఇటలీలోని సాపియెంజా విశ్వవిద్యాలయాల సహకారంతో నిర్వహించనున్నారు. ఎంపికైన అభ్యర్థి అంతర్జాతీయ పరిశోధన బృందంతో కలిసి పనిచేసే అవకాశం పొందుతారని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో బీటెక్ లేదా ఎంటెక్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గేట్ అర్హత, పరిశోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మూడేళ్ల కాలపరిమితి గల ఈ ఫెలోషిప్‌లో తొలి రెండేళ్లు నెలకు రూ.37 వేలతో పాటు హెచ్‌ఆర్‌ఏ, మూడో ఏడాది సీనియర్ రీసెర్చ్ ఫెలోగా నెలకు రూ.42 వేలతో పాటు హెచ్‌ఆర్‌ఏ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు డాక్టర్ శాంతను సాహా ప్రధాన పరిశోధకుడిగా వ్యవహరిస్తుండగా, డీఎస్టీ నుంచి రూ.45.43 లక్షల గ్రాంటు మంజూరైంది. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 12లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారికి భవిష్యత్తులో పీహెచ్‌డీ చేసే అవకాశం కూడా ఉంటుందని విశ్వవిద్యాలయం పేర్కొంది.

# ఇస్నాపూర్ పరిధిలో 4 నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటుకు కృషి

- లో వోల్టేజ్ సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, జూన్ 5, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు లో వోల్టేజ్ సమస్య ఉత్పన్నం కాకుండా నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇస్నాపూర్ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపల్ తో పాటు నాగులపల్లి, వెలిమెల, కొల్లూరు, భానూరు, నందిగామ, క్యాసారం పరిధిలో ఇటీవల పెద్ద ఎత్తున నూతన కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. ఇందుకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు. లో వోల్టేజ్ సమస్య ఉత్పన్నం కాకుండా పి టి ఆర్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. నూతనంగా కర్దనూర్, వెలిమల తాండ, నాగులపల్లి డబుల్ బెడ్ రూమ్ సముదాయం, పాశమైలారం పరిధిలో ఔట్ డోర్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు కోసం త్వరలో రెవెన్యూ అధికారులతో చర్చించి స్థలాలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ముత్తంగి పరిధిలో ఇండోర్ సబ్ స్టేషన్ కోసం సైతం స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు.
కొల్లూరు పరిధిలో 130 కోట్ల రూపాయలతో 132 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటునకు ప్రభుత్వం పరిపాలన అనుమతులతో పాటు, స్థలం సైతం కేటాయించడం జరిగిందని, పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే సూచించారు. లకడారం పరిధిలో నిర్మిస్తున్న నూతన సబ్ స్టేషన్ పనులు తుది దశకు చేరుకున్నాయని.. త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్లు అధికారులు ఎమ్మెల్యే జీఎంఆర్ కు తెలిపారు. ఈ సమావేశంలో డిఈ నెహ్రూ నాయక్, ఏడిఈ తులసీ రామ్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాం మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా లగిశెట్టి రాకేశ్ ఏకగ్రీవ ఎన్నిక

**-ఉపాధ్యక్షులుగా యాదండ్ల సుమన్**

**ఎరోజు సత్యనారాయణ**



**పెద్దపల్లి :జూన్,5(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని ఉప సర్పంచ్‌లందరూ కలిసికట్టుగా సమావేశమై ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఈ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. నూతన కార్యవర్గ వివరాలు మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడుగా లగిశెట్టి రాకేశ్ (ఎగ్లస్పూర్ గ్రామం) ?ఉపాధ్యక్షులుగా యాదండ్ల సుమన్ (ముర్ముర్ గ్రామం), ఎరోజు సత్యానారయణ(సోమన్ పల్లి గ్రామం) ?ప్రధాన కార్యదర్శిగా కొండ మహేష్ (అంతర్గాం గ్రామం) ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని ఉప సర్పంచ్‌లందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుంటూ మండలంలోని గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోర్శెట్టి సాగర్ (మద్దిరాల) బోండ్ల సురేష్ (పొట్యాల) గుమ్ముల శ్రీకాంత్ (ఎల్లంపల్లి) ఐలవేణి అనసూర్య (ఆకనపల్లి) మేకల విద్య (కుందనపల్లి) కోయిలాల పోచమ్మ (రాయదండి) బొడ్డు ఉమారాణి (గోలివాడ) బియ్యాల శ్రావణ్ ( విస్సంపేట్) ఈసెట్టి ఉషారాణి( అంతర్గం టౌన్)చిలుక సాగర్ ( బ్రాహ్మణపల్లి) కరివేద స్రవంతి( పెద్దంపేట)తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలి
- మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి



**జగిత్యాల: జూన్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా వెల్గటూర్ మండలం పాశిగామ, స్తంభం పెల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి వెను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. వర్షాలకు కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్.డి.వో మధుసూదన్, డీ.ఎస్.వో మనోజ్ కుమార్, డి.ఎం. జితేంద్ర ప్రసాద్, తహసిల్దార్, ఎంపిడివో, ఎంపివో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గన్ పార్క్‌లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల: జూన్ 5 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణ కేంద్రంలోని గన్ పార్క్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ సూచించారు.పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న కలెక్టర్, మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలి

**టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్**



**టేకులపల్లి జూన్ 5 (తెలంగాణ వాణి)**
ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో, పారదర్శకంగా మరియు వేగవంతంగా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. శుక్రవారం ఆయన టేకులపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యత,దరఖాస్తుల పరిష్కార విధానం, కార్యాలయ నిర్వహణ తీరుపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావాణి, భూభారతి, సాదా బైనామా, జనన-మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తదితర దరఖాస్తుల స్వీకరణ, పెండింగ్ వివరాలను కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు. దరఖాస్తుల నమోదు, పరిష్కార స్థితికి సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. .ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దరఖాస్తును ప్రాధాన్యత క్రమంలో పరిశీలించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని తహసీల్దార్ వీరభద్రంను ఆదేశించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడాన్ని గమనించిన కలెక్టర్, వాటి నిర్వహణపై అధికారులను ప్రశ్నించారు. భద్రతా పరంగా, కార్యాలయ పర్యవేక్షణకు సీసీ కెమెరాల వ్యవస్థ అత్యంత కీలకమని, వెంటనే అవసరమైన మరమ్మతులు చేపట్టి అన్ని కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, సమయపాలన పాటించినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యాలయానికి వచ్చే ప్రతి పౌరునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ అధికారులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి శ్రీధర్ బాబు ఆత్మహత్యపై తీవ్ర దిగ్భ్రాంతి

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మారపల్లి సుధాకర్ డిమాండ్**

**హైదరాబాద్ జూన్ 05 (తెలంగాణ వాణి స్టేట్ కోఆర్డినేటర్)**



రంగారెడ్డి జిల్లా గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న శ్రీధర్ బాబు మృతి సర్వత్రా బాధను కలిగించిందని తెలంగాణ గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు మారపల్లి సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు, అధికారుల వేధింపుల కారణంగానే ఈ దారుణం జరిగిందని తోటి ఉద్యోగులు చెబుతున్నారని తెలిపారు. ?ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశామని అన్నారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత చూపాలని ప్రధాన డిమాండ్లుగా పేర్కొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**కలెక్టర్ చిత్ర మిశ్రా**

**ఈ.వి.ఎమ్ గోదాం తనిఖీ**



**కరీంనగర్:జూన్ 05 (తెలంగాణ వాణి)**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరిం చాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా అన్నారు.జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎలక్షన్ సిబ్బందితో కలసి తనిఖీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా మాట్లాడుతూ ఈవియం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలనీ సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించారు.ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ లను క్షుణ్ణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు.ఈవిఎం ల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు.ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమ త్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదులను వి వి ప్యాట్ స్టోరేజీ విధానాన్ని పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ అదరపు కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏన్,వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్,సిపియం పార్టీ ప్రతినిధి డి,నరేష్ పటేల్,ఏఐఎంఐఎం పార్టీ ప్రతినిధులు సయ్యద్ ఇబ్రహీం,మాజిద్ హుస్సేన్, బిజెపి పార్టీ ప్రతినిధి బి. సాయికృష్ణ ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 8న పెద్దపల్లికి మాజీ మంత్రి హరీష్ రావు

**నియోజకవర్గ స్థాయి సమావేశానికి తరలిరావాలని దాసరి మనోహర్ రెడ్డి పిలుపు.**

**పెద్దపల్లి:జూన్, 05( తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**



పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా,భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాట వ్యూహాలను ఖరారు చేసేందుకు ఈ నెల 08న నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి మెయిన్ రోడ్డులో గల తిరుమల గార్డెన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానుందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్,మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు హాజరై,పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడానికి,ప్రజా పక్షాన నిలబడి పోరాడటానికి ఈ సమావేశం ఒక దిక్సూచిలా మారబోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు,నియోజకవర్గంలోని ప్రస్తుత మాజీ ప్రజా ప్రతినిధులు,అన్ని మండలాల పట్టణాల కార్యవర్గ సభ్యులు,ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## పర్యావరణ పరిరక్షణే భావితరాల భద్రత

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత**




**కొత్తగూడెం, జూన్ 05 (తెలంగాణ వాణి)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ప్రకృతిని కాపాడడం ద్వారా భావితరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు.అనంతరం న్యాయమూర్తి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా కోర్టు ప్రాంగణం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న వారు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, ఎన్జీవోస్ , పారలీగల్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 47వ డివిజన్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**మొక్కలు నాటిన మేయర్, కార్పొరేటర్**

**పాల్వంచ, జూన్ 05 (తెలంగాణ వాణి)**



ప్రకృతి రక్షణలోనే ప్రజా క్షేమం ఉందని, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనమే లక్ష్యంగా 47వ డివిజన్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.47వ డివిజన్ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు (జీవీఆర్) ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ గణేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా హాజరయ్యారు. వారితో పాటు కార్పొరేటర్ జీవీఆర్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# కోర్టుల్లో ఏ.ఐ వినియోగాన్ని సుప్రీంకోర్టు నియ మాలు నిషేధిస్తున్నాయి




కోర్టు ప్రక్రియలలో ఉపయోగిం చే AI వ్యవస్థలు 'కేవలం సహాయక సామర్థ్యంతో మాత్రమే పనిచేయాలి' మరియు 'మానవ తీర్పు మరియు న్యాయాధికారానికి కచ్చితంగా లోబడి ఉండాలి' అని వారునొక్కిచెబుతున్నా రు; జూన్ 20 వరకు ప్రజల నుండి వ్యాఖ్యలు మరియు సూచనలు ఆహ్వానించబ డ్డాయి.న్యాయపరమైన ఫలితాలను నిర్ధారించడానికి కృత్రిమ మేధస్సు (AI ) వాడకాన్ని నిషేధిస్తూ,సుప్రీం కోర్టు ూ× కమిటీ ముసాయిదా నిబంధనలను ప్రతిపాదిం చింది.ఈ నిబంధనల ప్రకారం, తప్పనిసరి మానవ పర్య వేక్షణ లేకుండా AI సహాయం తో శిక్షలు విధించడం,AI వ్యవస్థలు పార్టీలు లేదా సాక్షుల ప్రొఫైలింగ్ చేయ కుండా నిరోధించడం,మరి యు ఏ కోర్టు ప్రక్రియలోనైనా "అస్పష్టమైన" లేదా "వివరించ లేనిAI వ్యవస్థల వాడకాన్ని అనుమతించకపోవడం వంటివి ఉంటాయి.

తీర్పులు ఇవ్వడంలో న్యాయ స్థానాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI పై ఎక్కు వగా ఆధారపడటంపై ఇటీ వలి నెలల్లో సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన ఆందోళనల నేపథ్యం లో ఈ ప్రతిపాదిత నిబంధనలు వచ్చాయి.మార్చిలో, జస్టిస్ పి.ఎస్.నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం, AI సహాయంతో రూపొందించబ డిన ఉనికిలో లేని తీర్పులపై ఆధారపడినందుకు ఒక ట్రయల్ కోర్టును మందలించింది.ఇది కేవలం "నిర్ణయం తీసుకోవడంలో లోపం" మాత్రమే కాదని,న్యాయ పరమైన "దుష్ప్రవర్తన" కిందకు వస్తుందని వ్యాఖ్యానించింది.

'కోర్టులలో కృత్రిమ మేధస్సు (AI ) వినియోగానికి సంబం ధించిన నిబంధనలు,2026' యొక్క ప్రాథమిక ముసాయి దాను ప్రచురించారు.ప్రక్రియ లలో ఉపయోగించే AI వ్యవస్థలు "కేవలం సహాయక సామర్థ్యంతో మాత్రమే పనిచేయాలి"మరియు "మానవ తీర్పు మరియు న్యాయా ధికారానికి కచ్చి తంగా లోబడి ఉండాలి" అనే అంశాలను బుధవారం పబ్లిక్ నొక్కి చెప్పింది.

సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నరసింహ అధ్యక్షతన, జస్టిస్‌లు సంజీవ్ సచ్‌దేవా,రాజా విజయరాఘ వన్ వి.,అనూప్ చిట్కారా మరియు సూరజ్ గోవింద రాజ్‌లతో కూడిన ఈ కమిటీ, ముసాయిదా నిబంధనలను ఖరారు చేయడానికి ముందు, వాటిపై సంబంధిత వర్గాల నుండి,అలాగే ప్రజల నుండి వ్యాఖ్యలు మరియు సూచన లను ఆహ్వానించింది.

**సబ్-కి గడువు**
ప్రతిస్పందనలను సమర్పిం చడానికి చివరి తేదీ జూన్ 20.ముసాయిదా నిబంధనల ప్రకారం,AI వ్యవస్థల ద్వారా వ్యక్తిగత డేటా ప్రాసెసింగ్ అనేది డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణ చట్టం, 2023లోని నిబంధనలచే నియంత్రించ బడుతుంది. జాతి, మతం, కులం,లింగం,వైకల్యం,భాష, ఆర్థిక స్థితి లేదా రాజ్యాంగం ప్రకారం నిషేధించబడిన మరే ఇతర కారణం ఆధారంగా AI వ్యవస్థలు "పక్షపాతాన్ని కొనసాగించకూడదు,పెంచ కూడదు లేదా ప్రవేశపెట్ట కూడదు" అని కూడా ఇది నొక్కి చెబుతుంది.

**'హ్యూమన్-ఇన్-ది-లూప్**
వ్యక్తిగత స్వేచ్ఛకు అధిక స్థాయి ప్రమాదం కలిగించే దరఖాస్తులు,ఏవైనా చట్టబద్ధ మైన"ఒక వ్యక్తి హక్కు,లేదా న్యాయపరమైన ఫలితాల సమగ్రతకు అనుగుణంగా పటిష్టమైన రక్షణలు వర్తిస్తా యి,వీటిలో తప్పనిసరిగా మానవ ప్రమేయం మరియు స్వతంత్ర పర్యవేక్షణ కూడా ఉంటాయి,"అని ముసాయిదా పేర్కొంది. AI సహాయక న్యాయ వ్యవస్థలు "డిజిటల్ అంతరాలను పెంచకూడదని" మరియు గ్రామీణ,ఆర్థికంగా వెనుకబడిన లేదా భాషాప రంగా విభిన్న వర్గాలతో సహా వాటాదారులందరికీ అందుబా టులో ఉండాలని ఇది మరింతగా హెచ్చరిస్తుంది.

ముసాయిదా నిబంధనలు కేసు నిర్వహణ,కారణాల జాబితాల తయారీ,విచార ణల షెడ్యూలింగ్,కోర్టు కార్యకలాపాల లిప్యంతరీకరణ మరియు తీర్పుల అనువాదం వంటి పరిపాలనా విధులకు ూ× వినియోగాన్ని అనుమతించినప్పటికీ, కోర్టు ప్రక్రియలలో "రిస్క్ స్కోరింగ్" కోసం AI వ్యవస్థలను ఉప యోగించరాదని స్పష్టం చేస్తున్నాయి.ఇందులో పలా యన ప్రమాదాన్ని అంచనా వేయడం,పునరావృత నేరాలను అంచనా వేయ డం,బెయిల్ అర్హతను మూ ల్యాంకనం చేయడం,లేదా పార్టీలు లేదా సాక్షుల విశ్వస నీయతను నిర్ధారించడం వంటివి ఉంటాయి.

ఇది నిఘా లేదా కొనసాగింపు కోసం AI వ్యవస్థలను ఉప యోగించకుండా అధికారుల ను నిరోధిస్తుంది.ప్రస్తుతం అమలులో ఉన్న సంబంధిత చట్టం ద్వారా ప్రత్యేకంగా అధికారం ఇవ్వబడిన సంద ర్భాలు మినహా,న్యాయాధికారులు,న్యాయవాదులు, వ్యాజ్య దారులు మరియు ఇతర భాగస్వాములను కఠినంగా పర్యవేక్షించడం.

**'అపెక్స్ బాడీ**
న్యాయవ్యవస్థలో AI స్వీకరణను పర్యవేక్షించడా నికి మరియు ప్రమాణాల నిర్ధారణ,విధానాల అభివృద్ధికి మార్గనిర్దేశం చేయడానికి, సుప్రీంకోర్టులో పూర్తికాల "అత్యున్నత సంస్థ"ను ఏర్పాటు చేయాలని ముసా యిదా నిబంధనలు ప్రతిపాదిస్తున్నాయి.

ఈ అత్యున్నత సంస్థలో, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) నామినేట్ చేసిన ఇద్దరు సుప్రీం కోర్టు న్యాయ మూర్తులు ఉంటారని,వారి లో ఒకరు ఎక్స్-అఫీషియో ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తార ని;సీజేఐ నామినేట్ చేసిన ఇద్దరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు మరియు ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తులు;సీజేఐ నామినేట్ చేసిన జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థ లేదా ఏదైనా ప్రతిష్టాత్మ క సంస్థ నుండి ఒక సభ్యుడు; ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫ ర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీ హోదాకు తక్కువ కాని ఒక అధికారి;సీజేఐ నామినేట్ చేసిన ఒక ఆర్థిక నిపుణుడు మరియు ఒక సైబర్ సెక్యూరి టీ నిపుణుడు;తదితరులు ఉంటారని అది...

**ఇరికి మహేష్**
**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్**
**జాతీయ అవార్డు గ్రహీత.**
**యువ న్యాయవాది**
**9866135431**



# వసుమతి మృతికి కారుకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **వసుమతి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన టీబీజీకేఎస్ నేతలు**
- **కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి**
- **టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ**



**కొత్తగూడెం సింగరేణి, జూన్ 05 (తెలంగాణ వాణి)**
సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే – 5ఇంక్లైన్ లో అప్రెంటిస్ గా చేస్తున్న గిరిజన బిడ్డ బీజ వసుమతి (23) మృతి బాధాకరం. శుక్రవారం బాబుక్యాంపులో ని మృతురాలు వసుమతి నివసిస్తున్నటువంటికి టీబీజీకేఎస్ నాయకులు వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ మాట్లాడుతూ పీవీకే 5 ఇంక్లైన్ లో ఆమె పురుగుల మందు తాగి హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగినదని చెప్పడం బాధాకరంగా ఉందన్నారు. తన మృతికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ద్వారా సంతాపాన్ని తెలియజేశారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ విశాల దృక్పథంతో సింగరేణిలో ఆడవారికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. కానీ ఇలా జరగడం బాధాకరమని వివరించారు. వసుమతి చావుకు కారకురాలైన వారు ఎంతటి వారైనా శిక్షించవలసిందిగా సింగరేణి యాజమాన్యాన్ని ఆయన కోరారు. ఎన్నో ఆశలతో చదువుకొని అప్రెంటిస్ చేశాక ఉద్యోగం పొందాలనే ఆశతో సింగరేణిలో అప్రెంటిస్ గా జాయిన్ కావడం జరిగినదన్నారు. కానీ కొందరు వేధింపులకు గురి చేశారని, వారి వేధింపులు తాళలేక బలవన్మరణం చేసుకోవడం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. వసుమతిని వారి కుటుంబానికి తీసుకువచ్చి ఇవ్వలేమన్న ఆయన కానీ ఆ కుటుంబానికి ఓదార్పుగా అప్రెంటిస్ట్ ట్రైన్ కి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా యాజమాన్యం ప్రకటించవలసిందిగా టీబీజీకేఎస్ యూనియన్ తరపున ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం మానవతా దృక్పథంతో న్యాయ విచారణ జరిపించి బాధ్యులు ఏ హోదాలో ఉన్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేగాక శాఖపరంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు. కఠిన చర్యలు తీసుకుంటేనే ఇంకొకసారి ఇటువంటివి రిపీట్ కాకుండా ఉంటాయన్నారు. వసుమతి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ టీబీజీకేఎస్ పోరాడుతూనే ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీ.బీ.జీ.కే.ఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య,లీగల్ అడ్వైజర్ జీ.కే సంపత్, సంయుక్త కార్యదర్శి వసికర్ల కిరణ్ కుమార్, కేంద్ర కమిటీ సభ్యులు కాగితాపు విజయ్ కుమార్,ఎం.టెక్ మహేందర్, పీవీకే ఫిట్ సెక్రటరీ నమిల్ల వెంకటేశ్వర్లు, రవివర్మ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, జూన్ : 05 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
మారుతున్న వాతావరణ పరిస్థితులు, గ్లోబల్ వార్మింగ్ సవాళ్లను ఎదుర్కోవడానికి అడవులను రక్షించుకోవడం ఒక్కటే మార్గమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆదిలాబాదు గ్రామీణ మండలం యాపల్‌గూడ బీట్‌లో అడవుల పునరుజ్జీవనం కోసం సరికొత్త హై డెన్సిటీ మిక్స్ ప్లాంటేషన్ విధానంలో భారీగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ బృహత్తర కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ లతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తీర్ణం పెంపుదలే ధ్యేయంగా ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో విస్తృతం అవగాహన కల్పిస్తూ సంరక్షిస్తుందని అన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, గ్లోబల్ వార్మింగ్



సవాళ్లను ఎదుర్కోవడానికి అడవులను రక్షించుకోవడం ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో పచ్చదనం – ప్రగతికి ప్రణాళిక" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఒక ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని వృక్షాలుగా మార్చే వరకు సంరక్షించడం అంతకంటే ముఖ్యమని, నాటిన ప్రతి మొక్కను బ్రతికించుకునేలా అధికారులు, ప్రజలు సమిష్టిగా బాధ్యత తీసుకోవాలని సూచించారు.

అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. పాస్టిక్ వినియోగాన్ని తగ్గించి తమ వంతు బాధ్యత గా మెలగని సూచించారు. ప్రకృతి సమతుల్యత దెబ్బతింటే మానవాళి మనుగడకే ప్రమాదమని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తుచేశారు. పోలీస్ శాఖ తరపున జిల్లా వ్యాప్తంగా మొక్కల పెంపకానికి, అడవుల రక్షణకు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఈ హరిత సంకల్పం విజయవంతం అవుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, ఆదిలాబాదు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ నిరోష, డిఎస్పీ జీవన్ రెడ్డి, ఎఫ్డిఓ అరవింద్, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు. విద్యార్థులు, అటవీ, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రజాపోరాటాలు, కూనంనేని ప్రగతికి ఆకర్షితులై భారీగా చేరికలు

- **పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచే ఏకైక పార్టీ సిపిఐ**
- **గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలి**
- **అంబేద్కర్ నగర్ సమగ్ర అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**కొత్తగూడెం, జూన్ 05 (తెలంగాణ వాణి)**
ఎమ్మెల్యే కూనంనేని ప్రగతి, సిపిఐ ప్రజాపోరాటాలకు ఆకర్షితులై పేద, బడుగు, బలహీన వర్గాలు భారీగా పార్టీలో చేరుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి మండలం అంబేద్కర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన 15 కుటుంబాల వారు శుక్రవారం కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారికి ఆయన ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పేద ప్రజల ఆశాజ్యోతిగా సిపిఐ నిలిచిందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ఏకైక పార్టీ ఎర్రజెండానే అని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన కొత్త సభ్యులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి సేవలందిస్తూ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ నగర్ గ్రామాభివృద్ధికి, అక్కడ దశాబ్దాలుగా వేధిస్తున్న సమస్యల శాశ్వత పరిష్కారానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కూనంనేని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్నారని, ప్రజల పక్షాన నిలబడి పోరాడే కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వివరించారు. పార్టీలో చేరిన వారిలో పోతురాజు శ్రీను, మధు, ఎం. పుల్లయ్య, ఇనుగంటి రాజు, మహేష్, సారయ్య, భాస్కర్, పరిశుద్ధ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, నాయకులు నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, జగదంబ, మేఘనాథ్, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ కె.హరిత హెచ్చరిక**




**ఆసిఫాబాద్ జూన్ 05 (తెలంగాణ వాణి)**
జిల్లాలో సరైన అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.హరిత హెచ్చరించారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలం కొత్తసార్సాలా గ్రామం వద్ద సార్సాలా వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి అనుమతి పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాగులు, చెరువుల నుంచి అనుమతి లేకుండా ఇసుక, మట్టిని తరలించడం నేరమని తెలిపారు. ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి 'మన ఇసుక వాహనం' యాప్ ప్రారంభించిందని, ఇసుక తరలించే వారు యాప్‌లో స్లాట్ బుక్ చేసుకుని అనుమతి తీసుకోవాలని సూచించారు. సరైన అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ట్రాక్టర్ల డ్రైవర్లు పాల్గొన్నారు.

## అమ్మ పేరు మీద ఒక మొక్క నినాదంతో మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**ఎల్లారెడ్డి జూన్ 05 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



భారత ప్రధానమంత్రి దేశ ప్రధానిగా విజయవంతంగా 12 సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని, ఆయన ఒక విశిష్టమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం పర్యావరణ దినోత్సవం కావున పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రతి ఒక్కరి జీవితంలో అమ్మ స్థానాన్ని గౌరవిస్తూ "అమ్మ పేరిట ఒక మొక్కను నాటడం బిజెపి ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు దివిటీ రాజేష్ పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటడం తో పలువురు ప్రశంసిస్తున్నారు.

## పర్యావరణహితంగా జీవించినప్పుడే మానవ మనుగడ సాధ్యం

**జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి**



**కరీంనగర్:జూన్ 05 (తెలంగాణ వాణి)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద ర్భంగా శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధన్గర్వాడి , మంకమ్మతోటలో గత 35 రోజుల నుండి నిర్వహిస్తున్న టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ విద్యార్థులకు నోటు సే ప్లాస్టిక్ అనే అంశంపై చిత్ర లేఖన పోటీలు అలాగే పర్యా వరణహితం అనుగుణంగా తయారు చేసిన క్రాఫ్ట్ పోటీలు మరియు పర్యావరణహిత మైన ఆహార పండుగ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ హితంగా మనిషి జీవించిన ప్పుడే మానవమనగడ సాధ్యమవుతుందని లేదంటే చాలా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈరోజు ఎవరి చేతిలో చూసినా ప్రతి చిన్న పని కూడా ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ వస్తువులు వాడడం సర్వసాధారణమైపోయిందని పర్యావరణానికి చాలా నష్టం చేసే అని వారు తెలిపారు మనిషి పర్యావరణహితంగా జీవించడం అలవాటు చేసుకో వాలని అప్పుడే రేపటి భావిత రాలకు జీవించడానికి గాలి నీరును అందించగలుగు తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కోర్స్ డైరెక్టర్ ప్రధానోపాధ్యాయురాలు గొట్టే ప్రమోద మాట్లాడుతూ పర్యా వరణాన్ని కాపాడితే అది మనలను కాపాడుతుందని కాబట్టి ఏ పని చేసినా పర్యావరణ స్పృహతో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అతిథులు గా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి,మిల్కూరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ టీచర్ శిక్షణ పొందుతున్న వారు పర్యావర ణం స్పృహ కలిగి ఉండాలని రేపటి తరానికి తయారు చేసే గురుతర బాధ్యత ఉపాధ్యా యుల పైన ఉందని కాబట్టి మనిషి పర్యావరణ పరిరక్షణ ప్రథమ కర్తవ్యంగా భావించి పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యతను ఉపాధ్యాయులు స్వీకరించాలని కోరారు. ఈ మేళాలో 300 పైగా ఆహార పదార్థాలను తయారు చేయడం జరిగింది. అలాగే గిరిజన సాంప్రదాయ ఆహార మైన ఇప్పపువ్వుతో కూడిన లడ్డూలు,చద్దన్నం,నల్ల నువ్వుల లడ్డూలు,సర్వ పిండి,వడలు,బబ్బరగుడాలు,మక్కగుడాలు,సున్నిపిండి లడ్డులు,రాగిసంకటి జొన్న గట్కాఅది ధర తదితర వివిధ రకాలైన ఆహార పదార్థాలను తయారు చేసి పర్యావరణ హితంగా మోదుగ ఆకులు, టేకు ఆకులు తదితర వాటితో వడ్డన చేయడం అందర్నీ ఆకట్టుకుంది. క్రాఫ్ట్ మేళాలో కాయితాలతో బుద్ధ విగ్రహాలు భిన్నమైన కళాకృతులు ఆకులతో వెల్లిన విభిన్న గృహ అవసర వస్తువులు తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రమీల, చెరుకు ప్రద్యుమ్న గాజుల రవీందర్, ఇఎస్. అనంతాచా ర్య,సుజాత,కృష్ణవేణి,సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**పాల్వంచ, జూన్ 05 (తెలంగాణ వాణి)**



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేట్ ఎస్‌జీఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో కొత్తగూడెం సెంట్రల్ పార్క్‌లో పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పార్క్‌లో పచ్చదనాన్ని పరిరక్షించేందుకు మొక్కను నాటారు. పార్క్‌లో ఉన్న ప్లాస్టిక్‌ను గోనె సంచుల ద్వారా సేకరించి డస్ట్‌బిన్‌లో వేశారు. "ప్లాస్టిక్ మహమ్మారిని దూరం పెడదాం, పచ్చని ప్రకృతిని కాపాడుకుందాం" అనే ప్లాస్టిక్ ప్రతిజ్ఞను పార్క్‌లో ఉన్న వాకర్లతో చేయించారు. ప్లాస్టిక్ వద్దు, ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్‌కు పూర్తిగా నో చెబుదాం. మొక్కలు నాటుదాం, మన పరిసరాలను పచ్చదనంతో నింపుదాం. ప్రకృతిని రక్షిద్దాం, భూమిని కాలుష్య రహితంగా మార్చడానికి మన వంతు కృషి చేద్దాం అని సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కో ఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి చారి, జిల్లా ట్రెజరర్ దాసరి సమ్మయ్య, సాంస్కృతిక విభాగ జిల్లా నాయకులు శనగ రామచందర్ రావు, వాకర్లు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, జూన్ : 05 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, అడవులు, జల వనరుల సంరక్షణే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవా వేడుకలను శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ లతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు గీతాలాపన, స్థానిక కళాకారుల స్వాగత నృత్యం ప్రదర్శనలు ఆహ్వానితులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడటం అనేది కేవలం అటవీ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ప్రభుత్వ శాఖతో పాటు జిల్లాలోని ప్రతి పౌరుడు ఇందులో భాగస్వాములు కావాలని అన్నారు. గతంలో ప్రతి ఇంటికి పంపిణీ చేసిన ఆరు మొక్కలను ఇంటి యజమానులు తమ కుటుంబ సభ్యుల్లా బాధ్యతగా సంరక్షించుకోవాలని సూచించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో నాటిన మొక్కలు పెరిగేలా విధిగా సర్పంచులు, కౌన్సిలర్లు, స్థానిక అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి దుకాణదారుడు తమ షాపుల ముందు మొక్కలను పెంచాలని, పిల్లల్లో చిన్నతనం నుంచే పర్యావరణ స్పృహ పెంపొందించేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు. అడవుల సంరక్షణతో పాటు స్థానిక గిరిజనులు, ప్రజల ఉపాధి మెరుగుపరచడమే తమ ప్రాధాన్యతని తెలిపారు. అటవీ సంరక్షణ సమితి ద్వారా లాక్ కల్టివేషన్ ను ప్రోత్సహిస్తూ అటవీ ఉత్పత్తుల ద్వారా స్థానికులకు పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని చిత్తడి నేలలను గుర్తించి, నోటిఫై చేయడం ద్వారా పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేసి, స్థానిక యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు యోచిస్తున్నట్లు వెల్లడించారు. మన నీటి నిల్వలకు ప్రధాన ఆధారమైన చెరువులు కబ్జాల బారిన



పడకుండా స్థానిక నాయకులు, ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వ్యవసాయ రంగంలో పంట కోత అనంతరం మిగిలిన వ్యర్థాలను పొలాల్లో కాల్చడంపై కఠిన హెచ్చరికలు జారీ చేశారు. వ్యర్థాలను దహనం చేయడం వల్ల గాలి పూర్తిగా కాలుష్యమవడమే కాకుండా, భూమిలోని మిత్రపురుగులు చనిపోయి భూసారం తీవ్రంగా దెబ్బతింటుందని, పక్క రైతుల పంటలకు కూడా ప్రమాదకరంగా మారుతుందని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి పంట వ్యర్థాలను తగులబెడితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. రైతులు ఈ వ్యర్థాలను కాల్చడానికి ప్రత్యామ్నాయంగా ఆధునిక యంత్రాల ద్వారా భూమిలోనే కలియదున్నుకోవాలని లేదా పశు వులకు మేతగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. భూగర్భ జలాలు, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంపై జిల్లా ప్రజలు దృష్టి పెట్టాలని కోరారు. రాబోయే కాలంలో బోర్లు ఎండిపోకుండా ఉండాలంటే ఇళ్ల వద్ద, బోర్ల వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే, కరెంటు బిల్లుల భారం తగ్గించుకుంటూ శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పథకాలైన పిఎం సూర్య ఘర్ యోజన, కుసుమ్ యోజనలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెల్స్, రూఫ్ టాప్ సిస్టమ్స్ అమర్చుకోవాలని పిలుపునిచ్చారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం రూపొందించిన ప్రత్యేక పోస్టర్లను ఈ సందర్భంగా విడుదల చేసిన కలెక్టర్ జిల్లాలోని జీవవైవిధ్య ప్రాంతాల ప్రాముఖ్యతను విద్యార్థులు, ప్రజలు క్షేత్రస్థాయిలో తెలుసుకునేలా 'వన దర్శనం' లాంటి అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని వెల్లడించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దుకాణదారుడు తమ షాపుల ముందు మొక్కలను పెంచాలని, పిల్లల్లో చిన్నతనం నుంచే పర్యావరణ స్పృహ పెంపొందించేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు. అడవుల సంరక్షణతో పాటు స్థానిక గిరిజనులు, ప్రజల ఉపాధి మెరుగుపరచడమే తమ ప్రాధాన్యతని తెలిపారు. ఇంట్లో, మార్కెట్, ఇతర పనుల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా పర్యావరణ కాలుష్యం జరుగుతున్న తీరును, నియంత్రణకు చేపట్టాల్సిన అంశాలను వివరించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న సర్పంచ్ లకు, అధికారులకు, ప్రముఖులకు ప్రశంస పత్రాలను కలెక్టర్, ఎస్పీ, అటవీ అధికారి, అతిథులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎక్సిబిషన్ ను, కాలుష్య నియంత్రణ మండలి స్టాల్ లను కలెక్టర్, ఎస్పీ కలిసి సందర్శించారు. అంతకుముందు అటవీశాఖ యొక్క పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పోస్టర్ ను, తెలుగు ప్రభ బుక్ లెట్ ను ఇతర అతిథులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాదు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జడ్పీ సీఈఓ రవి, డిఆర్డీఓ రవీందర్, డిపిఆర్ఓ ఇ.విష్ణువర్ధన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, డివైఎస్ఓ శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖ అధికారి రామారావు, ఎఫ్డిఓ అరవింద్, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు. విద్యార్థులు, అటవీ, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్, జూన్ 05 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
పర్యావరణ పరిరక్షణలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక" పర్యావరణ వారోత్సవాలు, అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం మామడ మండలం ఆరేపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులందరికీ పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి బాధ్యత అని తెలిపారు. పర్యావరణ కాలుష్యం కారణంగా నేడు పర్యావరణ సమతుల్యత దెబ్బతిని వాతావరణ పరిస్థితుల్లో ప్రమాదకరమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలన్నారు. పుట్టినరోజు నాడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వివరించారు. రైతులు పంట




వ్యర్థాలను కాల్చడం వల్ల కూడా పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని తెలిపారు. రైతులు పంట వ్యర్థాలకు నిప్పు పెట్టవద్దని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడటమే కాకుండా ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు కారణం అవుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయ మార్గాలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది తమ తమ ఇంటి నుంచే ప్రారంభం అవ్వాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని ప్రతి ఏడాది అడవులు దగ్ధమవుతున్నాయని, దీని ద్వారా పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని అన్నారు. అడవులు కాలిపోకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. కళాజాత బృందాలు పర్యావరణం పరిరక్షణపై అవగాహన కలిగేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కలెక్టర్, ఇతర అధికారులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, సీనియర్ సివిల్ జడ్జి రవీందర్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఎఫ్డిఓ నాగిని బాను, ఇతర అధికారులు, గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది

- రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య.

**నిర్మల్,జూన్:05(తెలంగాణ వాణి ప్రతినిధి)**
దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ, దివ్యాంగులు తమ సొంత కాళ్ల మీద నిలబడేలా ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తుందని అన్నారు. దివ్యాంగుల కొరకు రాష్ట్రంలో ప్రత్యేకంగా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిందన్నారు. 11 వేల దివ్యాంగ పొదుపు సంఘాల్లో దాదాపు 80 వేల మంది దివ్యాంగులు లబ్ధిపొందుతుందన్నారు. దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ విషయంలో ఉన్న కఠిన నిబంధనలు



సవరించామని, దీని ద్వారా ఎక్కువ మంది దివ్యాంగులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఆరు సంవత్సరాల లోపు దివ్యాంగుల ఆరోగ్యం మెరుగు కోసం బాల భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, దివ్యాంగుల ఉన్నతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ఈ అవకాశాలు ఉపయోగించుకొని, దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. దివ్యాంగుల కొరకు స్కూటీలు, అడ్వాన్స్ చక్రాల కుర్చీలు, ల్యాప్ టాప్ లు, స్మార్ట్ ఫోన్లు, వినికిడి యంత్రాలు, తదితర పరికరాలు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని అన్నారు. వీటి ద్వారా దివ్యాంగులకు ఎంతో మేలు కలుగుతుందని చెప్పారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన పలువురు దివ్యాంగులకు కార్పొరేషన్ చైర్మన్, కలెక్టర్ లు ల్యాప్ టాప్ లు, స్మార్ట్ ఫోన్‌లు, అడ్వాన్స్ చక్రాల కుర్చీలు అందించారు. అనంతరం కలెక్టర్ ప్రాంగణంలో కార్పొరేషన్ చైర్మన్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ లు కలిసి 38 మంది దివ్యాంగ లబ్ధిదారులకు ప్రత్యేక స్కూటీలు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ అధికారి వినూత్న, ఇతర అధికారులు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.



## ధరల పెరుగుదలపై రాజీలేని పోరాటం చేద్దాం

- పెట్రోల్, డీజిల్ భారాన్ని మోపడం దుర్మార్గం
- జూన్ 10 కలెక్టరేట్ ధర్నాను జయం చేయండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**చుంచుపల్లి, జూన్ 05 (తెలంగాణ వాణి)**
నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలపై రాజీలేని పోరాటం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండల విస్తృత కౌన్సిల్ సమావేశం శుక్రవారం బాబు క్యాంపు కార్యాలయం 'రజబ్ అలీ భవన్'లో జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. నిత్యావసరాల ధరల భారంతో సామాన్య ప్రజలు బ్రతికే పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జూన్ 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని



కోరారు. పార్టీ విస్తరణకు, స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, పాలమూరి శ్రీనివాస్, రాంచందర్, నాయకులు తోట రాజు తదితరులు పాల్గొన్నారు.



## రేపు జమ్మికుంటకు రానున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్

**జమ్మికుంట:జూన్ 05 (తెలంగాణ వాణి)**
హుజురా బాద్ అసెంబ్లీ నియోజకవర్గం లో జూన్ 7 ఆదివారం, జరుగనున్న సామాజిక పరివర్తన సదస్సుకు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర రథసారథి ఇబ్రామ్ శేఖర్ ముఖ్య అతిథులుగా మరియు బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ విశిష్ట అతిథు లుగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య మాట్లాడు తూ జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్ లోజరుగు తున్న క్యాడర్ క్యాంపు ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగును. టీ టిఫిన్ భోజన వసతి కూడా కలదని తెలిపారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్, కమలాపూర్, వీణవంక,ఇల్లంతకుంట, జమ్మికుంట. మండలాల నుండి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు ఉద్యోగ ఉపాధ్యా యులు,మేధావులు,యు వకులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి దొడ్డె సమ్మయ్య,సీనియర్ నాయకులు మారపల్లి మొగిలయ్య,అసెంబ్లీ ఇన్చార్జి వేల్పుల మల్లేష్,నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) సీనియర్ నాయకులు ఇదునూరి రమేష్,అసెంబ్లీ ఉపాధ్యక్షులు పెర్కశ్రీనివాస్,అసెంబ్లీ కార్యదర్శి గరిగె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న ఇల్లందులో ఐఎఫ్టియు జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు



**టేకులపల్లి జూన్ 5 (తెలంగాణ వాణి)**
భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను ఈనెల 10వ తేదీన ఇల్లందులో నిర్వహించనున్నట్లు ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జే.సీతారామయ్య తెలిపారు.శుక్రవారం టేకులపల్లి ఐఎఫ్టియు ఏరియా కమిటీ సమావేశం ఏరియా అధ్యక్షులు బోడ మంచ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జే.సీతారామయ్య మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులను కట్టుబానిసలుగా మారుస్తోందని విమర్శించారు.దీనికి వ్యతిరేకంగా కార్మికవర్గం పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ క్లాసులకు సంఘటిత,అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఇల్లందులో జరిగే ఈ రాజకీయ శిక్షణా తరగతుల్లో జాతీయ కార్మికోద్యమాలపై ఐఎఫ్టియు జాతీయ నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు,అంతర్జాతీయ కార్మికోద్యమాలపై ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ శిక్షణ ఇస్తారని సీతారామయ్య వివరించారు.అలాగే నాలుగు లేబర్ కోడులు కార్మిక వర్గంపై చూపే ప్రభావం గురించి జిల్లా కార్యదర్శిగా తాను,ఐఎఫ్టియు కర్తవ్యాలను జిల్లా అధ్యక్షులు కే.సారంగపాణి వివరిస్తారని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు నాయకులు మూడ్ బిచ్చు,సరికొండ, జంపన్న,డి.ప్రసాద్,రత్నాచారి,మధు,కానుగుల వెంకన్న,మేకల వినోద్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం సింగరేణి, జూన్ 05 (తెలంగాణ వాణి)**
అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ వికేసిఏం ప్రాంతంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా అటవీ అధికారి కృష్ణ గౌడ్ తదితరులు కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి**



**నిర్మల్, జూన్ 05 (తెలంగాణ వాణి)**
శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, మొక్కలు నాటి, పచ్చదనం పెంపొందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటడం వల్ల అందరం పర్యావరణ పరిరక్షణలో కృషి చేసినవారమౌతామని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక, కోర్టు బార్ అసోసియేషన్ ప్రతినిధులు శుభకరన్, అధికారులు చంద్రమోహన్, రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

## అనుమాన స్పదంగా వ్యక్తి మృతి



**మందమర్రి, జూన్ 05: (తెలంగాణ వాణి విలేకరి)**
మందమర్రి మండల పరిధిలో శుక్రవారం అనుమానస్పదంగా మారం రామకృష్ణ (46) అనే వ్యక్తి మృతిచెందాడు. ?పోలీసుల కథనం ప్రకారం, మండలం లోని కనగర్తి గ్రామానికి చెందిన సంపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన బావమరిది అయిన మారం రామకృష్ణ తన ఇంట్లో ఒంటరిగా నివసిస్తుండగా, శుక్రవారం రోజున తన స్నేహితులు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో వారు అనుమానం వ్యక్తం చేశారని వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారని తెలిపారు. మృతుడికి ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని, మరణంపై కుటుంబ సభ్యులకు ఎలాంటి అనుమానాలు లేవని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై నరేష్ వెల్లడించారు. సంపత్ ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వీకే కోల్‌మైన్‌లో హై డెన్సిటీ మిక్స్‌డ్ ప్లాంటేషన్

**కలెక్టర్, ఎస్పీ, సింగరేణి డైరెక్టర్లతో మొక్కలు నాటే కార్యక్రమం**

**కొత్తగూడెం సింగరేణి, జూన్ 05 (తెలంగాణ వాణి)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2026 సందర్భంగా కొత్తగూడెం ఏరియాలో సింగరేణి సంస్థ, తెలంగాణ అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వి.కె. కోల్ మైన్‌లో హై డెన్సిటీ మిక్స్‌డ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమం జరగగా, వీకేసీఎంలో మొక్కలు నాటే కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ బి. రోహిత్ రాజు , సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ పీ అండ్ పీ కె. వెంకటేశ్వర్లు, కొత్తగూడెం డీఎఫ్‌వో జి. కిస్టా గౌడ్, అడ్వైజరీ ఫారెస్ట్రీ మోహన్ చంద్రా పర్గెన్, కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేమ్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం అవసరమని



తెలిపారు. నేడు నాటిన మొక్కలను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమన్నారు. సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున హరితహారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, గనుల ప్రాంతాలను పచ్చదనంతో నింపేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నదని డైరెక్టర్ పీ అండ్ పీ కె. వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పర్యావరణాన్ని



పరిరక్షించినప్పుడే భావితరాలు క్షేమంగా ఉంటారని, దానికి అందరూ సహకరించాలని కోరారు.కార్యక్రమంలో వివిధ రకాల స్థానిక, పర్యావరణానికి అనుకూలమైన మొక్కలను నాటి వాటి సంరక్షణకు అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున్ రావు, ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఉన్నతాధికారులు, అటవీ శాఖ విభాగం, వీకేసీఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

## అడవుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత

- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలి
- ఫోర్-ఇన్-వన్ పర్యాటక ప్రాంతాలు కలిగిన అరుదైన ప్రాంతం ములుగు జిల్లా
- భక్తిభావం ఉట్టిపడేలా మేడారాన్ని పచ్చగా తీర్చిదిద్దాలి
- రాష్ట్రంలోనే అత్యధిక అడవులు కలిగిన జిల్లా,నియోజకవర్గాలలో ములుగు ప్రథమ స్థానం
- నియోజకవర్గంలో 77శాతం, జిల్లాలో 64శాతం డవులు.
- రాష్ట్ర పంచాయతీరాజ్ సీతక్క



**ములుగు, జూన్ 05 (తెలంగాణ వాణి)**
అడవుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, సరస్సు, అటవీ, ఆధ్యాత్మిక, పర్వత పర్యాటక ప్రాంతాలు ఒకేచోట ఉన్న అరుదైన జిల్లాగా ములుగు ప్రత్యేక గుర్తింపు పొందిందని, రాష్ట్రంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన జిల్లా, నియోజకవర్గంగా ములుగు అగ్రస్థానంలో ఉందని, నియోజకవర్గంలో 77 శాతం, జిల్లాలో 64శాతం అడవులు ఉన్నాయని తెలిపారు. మేడారాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్ది, అటవీ సంపదను భావితరాలకు అందించేందుకు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ములుగు జిల్లా ఇంచర్ల ఏకో పార్క్‌లో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క, ముఖ్య అటవీ సంరక్షణాధికారి కాళేశ్వరం జోన్ బి. ప్రభాకర్ ఐఎఫ్ఎస్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ అడవుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. అటవీ సంరక్షణపై గ్రామస్థాయిలో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వన సంరక్షణ కమిటీల తరహాలో గ్రామ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు,స్థానిక యువతతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి అడవుల రక్షణ బాధ్యతలను అప్పగిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఇప్ప పువ్వుతో తయారయ్యే ఉత్పత్తులకు మంచి గుర్తింపు ఉందని,కంక వనాలు,ఇప్ప చెట్ల పెంపకంపై గిరిజనులకు శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన జిల్లాగా ములుగు జిల్లా నిలిచిందని, ములుగు నియోజకవర్గంలో సుమారు 77శాతం అటవీ విస్తీర్ణం ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో సుమారు 64శాతం అటవీ విస్తీర్ణంతో ములుగు రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఈ అటవీ సంపదను భావితరాలకు అందించేందుకు మరింత శ్రద్ధతో సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి,తగిన వర్షపాతం,ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందాలంటే అడవుల పెంపకం,పరిరక్షణ అత్యంత అవసరమని అన్నారు.ప్రజలకు ఉపయోగపడే,స్వచ్ఛమైన గాలిని అందించే చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని, చెరువుల గట్లు, ఖాళీ స్థలాలు, రహదారుల పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని కోరారు. రహదారి విస్తరణల వల్ల భవిష్యత్తులో చెట్లు నష్టపోకుండా రోడ్లకు కొంత దూరంలో మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.మేడారం ప్రాంతాన్ని మరింత పచ్చదనంతో అభివృద్ధి చేయాలని,మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారుల ఇరువైపులా చెట్ల పెంపకం,డివైడర్ల అభివృద్ధి, కంక వనాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమ్మక్కసారలమ్మల వనదేవతల భక్తి భావం,సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కంక వనాలు, ఇప్ప చెట్ల పెంపకానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇప్ప పువ్వుతో తయారయ్యే ఆహార పదార్థాలకు మార్కెట్ అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో గిరిజనులకు శిక్షణలు అందించి, వాటిని జీవనోపాధి అవకాశాలుగా మలిచే ఒదుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. అడవుల సంరక్షణతో పాటు గిరిజనుల జీవనోపాధి,పర్యాటకాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని లక్నవరం,ం-ామప్ప,మల్లూరు,గోదావరి పరివాహక ప్రాంతాలు దేశ విదేశాల నుంచి పర్యాటకులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించే దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అడవులను సంరక్షిస్తూ,ప్రకృతి వనరులను కాపాడుతూ,ములుగు జిల్లాను మరింత అందమైన,ఆరోగ్యకరమైన,పర్యావరణహిత పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు ఈ సందర్భంగా సీసీఎఫ్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరిలో బాధ్యతను పెంపొందించే సందర్భంగా భావించాలని సూచించారు. నేను ఒక్కడిని చేస్తే ఏమవుతుంది అనే భావనను విడిచిపెట్టి,నా వంతు బాధ్యతను నేను నిర్వర్తిస్తాను అనే సంకల్పంతో ప్రతి వ్యక్తి ముందుకు రావాలని కోరారు.



## ఆదివాసీ గ్రామాల పైన ఫారెస్ట్ అధికారుల ఆంక్షలు అభివృద్ధిని అడ్డుకోవడమే

**నిరవదిక దీక్షలో గ్రామస్తులతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ :-**

**ఖానాపూర్ : 05 జులై (తెలంగాణ వాణి )**
పెంబి మండలం ఆదివాసీ గ్రామాల ప్రజలు అటవీ శాఖ కార్యాలయం ముందు చేస్తున్న నిరవదిక సమ్మె లో వారి సమస్యలు తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ .ఎమ్మెల్యే మాట్లాడుతూ పెంబి మండల ఆదివాసీ గ్రామల పైన అటవీ అధికారుల ఆంక్షలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవడమే అని,గ్రామస్తులు చేస్తున్న ధర్నా కి నా మద్దతు ఉంటుంది మన హక్కుల కోసం కొట్లాడితేనే,సమస్యకు పరిష్కారం దొరుకుతుంది అన్నారు.కేంద్ర ప్రభుత్వంకి సంబంధించిన అటవీ శాఖ,రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటుంది అన్నారు. అటవీ శాఖ ఆంక్షలతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులతో వారి సమస్య పరిష్కారానికి చేస్తున్న పోరాటంలో నేను కూడా అటవీ అధికారుల పైన పోరాటానికి సిద్ధం అన్నారు.ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుంది,ప్రతి పక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మకూడదు,గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు చేయని ఎన్నో పనులు ప్రజా ప్రభుత్వం పూర్తి చేస్తుంది అన్నారు.

## పర్యావరణ రక్షణకు మొక్కలు నాటాలి

**కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్ జూన్ 05 (తెలంగాణ వాణి ప్రతినిది)**
పర్యావరణ పరిరక్షణకు మనమందరం బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్స వం పురస్కరించుకొని ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక, అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని డీర్ పార్కులో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, చీఫ్ కన్జర్వేటివ్ ఆఫీసర్ క్షితిజ, వివిధ శాఖల అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.వచ్చే నాలుగు నెలల్లో విరివిగా మొక్కలు నాటేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. నాణ్యమైన మొక్కలను నర్సరీలో పెంచుతున్నామన్నారు. కాలుష్య రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని పేర్కొన్నారు. సీపీ గౌస్ ఆలం,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాట్లాడుతూ మన పూర్వీకులు మనకు కోసం మొక్కలు నాటినట్లు మనం భావితరాల కోసం మొక్కలు నాటి మంచి వాతావరణం అందించాలని పేర్కొన్నారు. నగరపాలిక పరిధిలో ఆరు నర్సరీలు ఏర్పాటు చేశామని ఇంటింటికి మొక్కలు అందిస్తామని 7.50 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. చీఫ్ కన్జర్వేటివ్ ఆఫీసర్ క్షితిజ మాట్లాడుతూ అవర్ క్లైమేట్ అవర్ ఫ్యూచర్ నేచర్ ఈజ్ ఇన్స్పిరేషన్ అని థీమ్ తో ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అన్ని పార్కుల్లో మొక్కలు నాటాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే.. ప్రకృతి మనల్ని కాపాడుతుం దని పేర్కొన్నారు.
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే మాట్లాడుతూ పర్యావరణ రక్షణకు పాఠశా లల్లో ఎల్పిజి గ్యాస్ సిలిండర్ లోనే వినియోగిస్తున్నట్లు తెలిపారు.మనం ఏదోరకంగా పర్యావరణాన్ని రక్షించాలని సూచించారు.
సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించ డం ముఖ్యమని కాంక్రీట్ జంగిల్ కారణంగా ఉష్ణోగ్ర తలు పెరుగుతున్నాయ న్నారు.అనంతరం పర్యావర ణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగంతో నష్టాలు, పచ్చదనం ప్రాముఖ్యత వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు

## కరీంనగర్ జిల్లాలో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం

- రైతులు ఆందోళన చెందవద్దు
- ప్రతి గింజ కొనుగోలు చేస్తాం
- ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై జిల్లా కలెక్టర్,సివిల్ సప్లయ్ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ జూన్ 05 (తెలంగాణ వాణి ప్రతినిది)**
కరీంనగర్ జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభు త్వం కొనుగోలు చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పురోగతిపై తడిసిన ధాన్యం కొనుగోలు అంశాలపై కలెక్టర్ చిత్రా మిశ్రా మరియు సివిల్ సప్లయ్స్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో మంత్రి ఫోన్‌లో సమీక్ష నిర్వహించా రు.కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఏర్పాటు చేసిన 317 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు 261 కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన కేంద్రాల్లో ఉన్న సుమారు 9,500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని త్వరిత గతిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.అలాగే జిల్లాలోని 16 మండ లాల్లో ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాల్లో 8 మండలాల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తయిం దని,మిగిలిన మండలాల్లో కూడా వేగవంతంగా కొను గోళ్లు పూర్తి చేయాలని సూచిం చారు.రైతులు తమ ధాన్యా న్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి పేర్కొన్నారు.అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుం దని,తడిసిన ధాన్యం విష యంలో కూడా రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా చర్యలు చేపడు తున్నామని తెలిపారు.
“ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభు త్వం కొనుగోలు చేస్తుంది. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం”అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## కడెం ప్రాజెక్ట్ నీటిలో పడి యువకుడు గల్లంతు

**కడెం :జులై 05 (తెలంగాణ వాణి )**
కడెం ప్రాజెక్టు జలాశయం వద్ద గురువారం సాయంత్రం ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయి ఓ యువకుడు గల్లంతైన ఘటన చోటుచేసుకుంది. అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పట్టణం శాంతినగర్ కాలనీకి చెందిన మంగ శ్రీను (38) ఈ నెల 4వ తేదీ సాయంత్రం కడెం ప్రాజెక్టును సందర్శించేందుకు వచ్చాడు. ప్రాజెక్టు సమీపంలోని మిషన్ భగీరథ ఇంటెక్ వెల్ వద్ద గల జలాశయం వద్ద బహిర్భూమికి వెళ్లి కాళ్లు కడుక్కుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో జారిపడి గల్లంతయ్యాడు.



గల్లంతైన మంగ శ్రీను నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం పారుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్లో ఆపరేటర్ విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.
ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కడెం ప్రాజెక్టు వద్దకు చేరుకుని కన్నీటి పర్యంతమయ్యారు. గల్లంతైన శ్రీను కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నప్పటికీ ఆయన ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సుజాతనగర్‌లో అక్రమ పశువుల రవాణా ముఠా అరెస్ట్



**సుజాతనగర్, జూన్ 05 (తెలంగాణ వాణి)**
సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను సుజాతనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలం నుండి సుజాతనగర్ వైపు అనుమానాస్పదంగా వస్తున్న అశోక్ లేలాండ్ మినీ ట్రక్కును (నెంబర్: టీజీ 29టీ 1053) సుజాతనగర్ పోలీసులు నిలిపి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా, పశువులను అత్యంత క్రూరంగా కట్టేసి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. రెండు ఆవు దూడలు, రెండు కోడి దూడలు, ఒక దున్నపోతును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రవాణాకు ఉపయోగించిన అశోక్ లేలాండ్ మినీ ట్రక్కును సీజ్ చేశారు. సూర్యాపేట జిల్లాకు చెందిన బత్తుల శ్రీను, మాదాసు శ్రీను లు టేకులపల్లి కి చెందిన సేవియా సహాయంతో పశువులను తక్కువ ధరకు రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా, కోదాడ సంతలో ఎక్కువ ధరకు విక్రయించడానికి అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడ్డారని సుజాతనగర్ ఆమె తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ ఎన్‌సిసి ఆర్మీ ర్యాలీ

**ఎల్బీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ, డిహెచ్ రావు.**




**హనుమకొండ జూన్ 5 (తెలంగాణ వాణి టౌన్)**
స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఎన్ సి సి ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో "నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. అవగాహన కార్యక్రమం కోసం కళాశాల నుండి ములుగు రోడ్డు ద్వారా,వేయి స్తంభాల గుడి నుండి హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వరకు పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ఎన్సిసి క్యాడెట్ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. నేడు ప్రకృతి ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితమై స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహార పదార్థాలు విషపూరితమై మానవులే కాకుండా జంతువులు కూడా మృత్యువాత పడుతున్నారు అని అందుకే ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో చైతన్య కల్పించడం కోసం ఈ మొక్కలు నాటే కార్యక్రమం, ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ప్రతిజ్ఞ చేశారు .మరియు ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఎన్ సి సి క్యాడేట్స్ పాల్గొన్నారు అని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం. సదానందం, కౌశిక్, మహెక్, తులసి రామ్, సమీర్, మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోట్ల విలువైన భూముల్లో ఇందిరమ్మ ఇండ్లు..

కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాలల్లో లక్ష ఇండ్లను నిర్మించి.. ఆ స్థలాల్లో వారి వాటాకు యజమానిని చేస్తూ పేదింటి ఆడబిడ్డలకు ఇవ్వబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార అండ్ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. పేదల జీవనోపాధికి ఏ మాత్రం ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని క్యూర్ పరిధిలో పేదలు నివాసముంటున్న ప్రాంతాలకు సమీపంలోనే అల్పాదాయ, మధ్యతరగతి వర్గాలకు లక్ష ఇండ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై శుక్రవారం సెక్రెటేరియట్‌లోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి క్యూర్ పరిధిలో లక్ష ఇండ్లకు ఇతర ప్రాంతాల్లో 2.50 లక్షలు మొత్తం 3.50 లక్షల ఇండ్లకు ఇప్పటికే పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

గత ప్రభుత్వం పేదల జీవన పరిస్థితులను, వారి ఉపాధి అవసరాలను ఏ మాత్రం పట్టించుకోకుండా హైదరాబాద్ నగరానికి 30-40 కిలోమీటర్ల దూరంలో అరకొరగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించిందని విమర్శించారు. ఫలితంగా ఆ గృహాలు ఖాళీగా, నిరుపయోగంగా మిగిలిపోయాయని పేర్కొన్నారు. ఇలాంటి తప్పిదాలను పునరావృతం చేయకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాల్లోనే గౌరవప్రదమైన జీవితం గడిపేలా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టబోతున్నామని వెల్లడించారు. సౌకర్యవంతంగా ఉండేలా ఇండ్ల డిజైన్లను రూపొందించాలని, ఇంటి నిర్మాణం కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణం ఉండేలా ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్‌కు కేంద్రం అడుగులు

- 2029 ఎన్నికల ముందే పునర్విభజన లక్ష్యం
- రాజకీయ పార్టీలతో సంప్రదింపులు
- దక్షిణాది ఆందోళనలకు పరిష్కార ప్రయత్నాలు
- పార్లమెంట్‌లో కొత్త బిల్లు తెచ్చేందుకు కసరత్తు



**న్యూఢిల్లీ, జూన్ 5** దేశంలోని పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు సమాచారం. 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే డీలిమిటేషన్ ప్రక్రియను పూర్తి చేయాలనే లక్ష్యంతో రాజకీయ పార్టీలతో సంప్రదింపులు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అవసరమైన చట్టపరమైన మార్పులపై కూడా కేంద్రం దృష్టి సారించినట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం దేశంలో లోక్‌సభ స్థానాల కేటాయింపు 1971 జనాభా లెక్కల ఆధారంగా కొనసాగుతోంది. గత కొన్ని దశాబ్దాలుగా జనాభాలో భారీ మార్పులు చోటుచేసుకున్న నేపథ్యంలో తాజా పరిస్థితులకు అనుగుణంగా నియోజకవర్గాల పునర్విభజన అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో కొత్త డీలిమిటేషన్ ప్రక్రియకు మార్గం సుగమం చేసే బిల్లును కేంద్రం తీసుకురావచ్చని ప్రచారం జరుగుతోంది. పునర్విభజన అమలులోకి వస్తే పలు రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాల సంఖ్యలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. జనాభా పెరుగుదల అధికంగా ఉన్న రాష్ట్రాలకు అదనపు ప్రాతినిధ్యం లభించే అవకాశముండగా, కొన్ని రాష్ట్రాల్లో ప్రస్తుత రాజకీయ సమీకరణాలు మారే పరిస్థితి ఏర్పడవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అంశంపై విస్తృత రాజకీయ ఏకాభిప్రాయం సాధించేందుకు కేంద్రం ప్రాంతీయ పార్టీలతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. పలు రాష్ట్రాలకు చెందిన ప్రధాన రాజకీయ పార్టీల అభిప్రాయాలను తెలుసుకుని వివాదాలకు తావులేకుండా ముందుకు సాగాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే డీలిమిటేషన్ ప్రతిపాదనపై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జనాభా నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించిన రాష్ట్రాలకు నష్టం కలగకూడదనే అభిప్రాయం అక్కడి రాజకీయ పార్టీల్లో వ్యక్తమవుతోంది. ఈ ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని అన్ని రాష్ట్రాలకు న్యాయం జరిగేలా సమతుల్య విధానాన్ని రూపొందించేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. రాజకీయ పార్టీలతో సంప్రదింపులు పూర్తైన తర్వాత డీలిమిటేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశముందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ప్రక్రియ పూర్తయితే దేశ రాజకీయ పటంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది.

# రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ విమర్శలు

**ఆర్థిక సంక్షోభ హెచ్చరికపై దుమారం**
**ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని ఆరోపణ**
**దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందన్న బీజేపీ**



**న్యూఢిల్లీ, జూన్ 5** దేశంలో త్వరలోనే ఆర్థిక సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని, పరిస్థితులు మరింత దిగజారితే అత్యవసర పరిస్థితుల తరహా పరిణామాలు చోటుచేసుకోవచ్చని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తూ, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నమని ఆరోపించింది. కాంగ్రెస్ గిరిజన విభాగం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన రాహుల్ గాంధీ దేశంలో ధరలు పెరుగుతున్నాయని, సామాన్య ప్రజలపై ఆర్థిక భారం అధికమవుతోందని అన్నారు. గతంలో దేశాన్ని ఆర్థిక ఒత్తిళ్ల నుంచి కాపాడిన పలు వ్యవస్థలు బలహీనపడ్డాయని ఆరోపించారు. ప్రజల అసంతృప్తిని అణచివేసేందుకు ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని కూడా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను నిరాధార ఆరోపణలుగా కొట్టిపారేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటోందని, భారత ఆర్థిక పరిస్థితి పటిష్టంగా ఉందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి సూచీలు, పెరుగుతున్న పెట్టుబడులు, పారిశ్రామిక వృద్ధి, విదేశీ మారక నిల్వలు ఆర్థిక బలానికి నిదర్శనమని వివరించారు. బీజేపీ ఐటీ విభాగం జాతీయ ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయ సామాజిక మాధ్యమాల వేదికగా స్పందిస్తూ, రాహుల్ వ్యాఖ్యలు ప్రజల్లో భయాన్ని పెంచే ప్రయత్నమని విమర్శించారు. గత పదేళ్లలో దేశ ఆర్థిక రక్షణ వ్యవస్థలు మరింత బలపడ్డాయని, ద్రవ్యోల్బణం నియంత్రణ, పెరుగుతున్న విద్యుత్ వినియోగం, వాహన విక్రయాలు, విదేశీ మారక నిల్వలు వంటి అంశాలు దేశ ఆర్థిక స్థిరత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్రమంత్రి లలన్ సింగ్ కూడా రాహుల్ వ్యాఖ్యలపై స్పందించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని, ప్రజాస్వామ్య విలువలకు ప్రధాని నరేంద్ర మోదీ కట్టుబడి ఉన్నారని అన్నారు. గతంలో దేశంలో అమలైన అత్యవసర పరిస్థితులను గుర్తు చేస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు, వాటిపై బీజేపీ నేతల ప్రతిస్పందనతో దేశ రాజకీయాల్లో మరోసారి ఆర్థిక వ్యవస్థ, ప్రజాస్వామ్య పరిరక్షణ అంశాలు చర్చకు వచ్చాయి. ఇరు పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతుండగా ఈ అంశం జాతీయ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

# జూన్ 6 నిరసనపై దుమారం

**'అడ్డుకుంటే అల్లర్లు' వ్యాఖ్యలతో వైరల్ వీడియో.. సీజేపీ చుట్టూ వివాదం**

**న్యూఢిల్లీ:** ఈ నెల 6న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి ముందు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)కి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. పార్టీ మద్దతుదారుడిగా చెప్పబడుతున్న ఓ వ్యక్తి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. వైరల్ అవుతున్న వీడియోలో అమిత్ కుమార్ సింధ్ అనే వ్యక్తి మాట్లాడుతూ, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకుంటే అక్కడే అల్లర్లు చెలరేగే అవకాశం ఉందని వ్యాఖ్యానించినట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే నిరసనలో పాల్గొనేవారు తమ రక్షణ కోసం పెప్పర్ స్ప్రేలు, కర్రలు వెంట తెచ్చుకోవాలని సూచించినట్లు వీడియోలో కనిపిస్తోంది. పోలీసులు నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునే అవకాశం ఉందని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చినట్లు తెలుస్తోంది. వీడియోలోని మరో భాగంలో "ఇప్పటివరకు చాలా భరించాం.. ఈసారి హద్దులు దాటుతాం" అంటూ చేసిన వ్యాఖ్యలు మరింత వివాదానికి కారణమయ్యాయి. దీంతో సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఈ నెల 6న భారత్‌కు రానున్నట్లు సమాచారం. అనంతరం పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి జంతర్‌మంతర్ వద్ద నిరసన కార్యక్రమానికి అనుమతి కోరనున్నట్లు తెలిసింది. వైరల్ వీడియోపై వివాదం నెలకొన్న నేపథ్యంలో స్పందించిన అభిజీత్ దీప్కే, తమ ఉద్యమం పూర్తిగా శాంతియుత పద్ధతుల్లోనే కొనసాగుతుందని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంపై తనకు పూర్తి విశ్వాసముందని, ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచే హక్కు ఉందని పేర్కొన్నారు. అయితే వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో జూన్ 6న జరగనున్న నిరసన కార్యక్రమంపై పోలీసు వర్గాలు అప్రమత్తంగా ఉన్నట్లు తెలుస్తోంది. నిరసన శాంతియుతంగా, చట్టబద్ధమైన పరిమితుల్లోనే కొనసాగుతుందా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఎయిర్‌పోర్టులో భారీ విదేశీ కరెన్సీ స్వాధీనం

- ముంబై సీఐఎస్ఎఫ్ అప్రమత్తతతో వెలుగులోకి ఘటన
- కోటి ముప్పై తొమ్మిది లక్షల విలువైన డాలర్లు గుర్తింపు





**ముంబై జూన్ 5** ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సిబ్బంది అప్రమత్తతతో భారీ మొత్తంలో విదేశీ కరెన్సీ పట్టుబడింది. సాధారణ భద్రతా తనిఖీల సమయంలో ఎక్స్-రే సామగ్రి పరిశీలన వ్యవస్థలో అనుమానాస్పద వస్తువు గుర్తించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సీఐఎస్ఎఫ్ సిబ్బంది ప్రయాణికుడి చేతి సామానును క్షుణ్ణంగా తనిఖీ చేయగా, ప్రకటించని విదేశీ కరెన్సీ బయటపడింది. మొత్తం లక్షా నలభై ఐదు వేల అమెరికన్ డాలర్లు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. భారత కరెన్సీలో దీని విలువ సుమారు కోటి ముప్పై తొమ్మిది లక్షల రూపాయలుగా అంచనా వేస్తున్నారు. ఈ విదేశీ కరెన్సీని తీసుకెళ్తున్న వ్యక్తి విదేశీ పౌరుడిగా గుర్తించారు. అతను ముంబై నుంచి అడిస్ అబాబా నగరానికి ప్రయాణిస్తున్న సమయంలో ఈ తనిఖీలు నిర్వహించారు. అవసరమైన అనుమతులు లేకుండా భారీ మొత్తంలో విదేశీ కరెన్సీ తరలించే ప్రయత్నం చేసినట్లు అధికారులు గుర్తించారు. వెంటనే ఆ వ్యక్తిని, స్వాధీనం చేసుకున్న కరెన్సీతో పాటు కస్టమ్స్ అధికారులకు అప్పగించినట్లు సీఐఎస్ఎఫ్ తెలిపింది. ఈ ఘటనపై కస్టమ్స్ శాఖ అధికారులు తదుపరి విచారణ చేపట్టారు. విమానాశ్రయ భద్రతలో భాగంగా నిర్వహించే తనిఖీల్లో సీఐఎస్ఎఫ్ సిబ్బంది చూపిన అప్రమత్తత వల్ల ఈ అక్రమ రవాణా యత్నం విఫలమైందని అధికారులు పేర్కొన్నారు. దేశ భద్రత, ఆర్థిక నేరాల నిరోధంలో భద్రతా బలగాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయాల్లో భద్రతా తనిఖీలు మరింత కట్టుదిట్టంగా కొనసాగుతున్నాయని, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఎలాంటి రాజీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

# రాజ్యసభ ఎన్నికల అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

**ఢిల్లీ:** రాజ్యసభ ఎన్నికలు, ఒడిశా ఉప ఎన్నికకు సంబంధించి బీజేపీ తన అభ్యర్థుల జాబితాను గ్నురువారం ప్రకటించింది. మొత్తం 11 మంది అభ్యర్థులతో జాబితాను ప్రకటించింది. రాజస్థాన్ నుంచి రాజ్యసభ ఎంపీ అభ్యర్థులుగా సతీశ్ పూనియా, అల్కా గుర్జర్, మధ్యప్రదేశ్ నుంచి తరుణ్ చుగ్, రజనీశ్ అగ్రవాల్, అరుణాచల్ ప్రదేశ్ నుంచి తాయ్ తాగాక్, మణిపూర్ నుంచి శారదా దేవిని బరిలోకి దింపింది. గుజరాత్ నుంచి రాజూభాయ్ శుక్లా, ముకేశ్‌భాయ్ రాఠ్వా, మాన్‌సింగ్ పర్మార్, జితేంద్రసింగ్, మేఘ్‌జీభాయ్ కంజారియా బరిలో నిలిచారు. ఇక ఒడిశా రాజ్యసభ ఉపఎన్నికలో దేబాశిష్ సామంతరాయ్‌ను రంగంలోకి దించింది. జూన్ 18న ఎగువ సభకు ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ రాష్ట్రాల్లో బీజేపీకి మెజారిటీ ఉన్న నేపథ్యంలో అభ్యర్థుల విజయం నల్లేరు మీద నడకే అని విశ్లేషకులు అంటున్నారు. 245 సభ్యులున్న రాజ్యసభలో ఎన్డీయే కూటమి సంఖ్యా బలం 148కాగా, బీజేపీ ఎంపీలు 113 మంది ఉన్నారు. ఇక రాజ్యసభ ఎంపీలు హర్దీప్ సింగ్ పురీ, దినేశ్ శర్మ, అరుణ్ సింగ్, ప్రొఫెసర్ రామ్ గోపాల్ యాదవ్‌ల పదవీ కాలంలో కూడా నవంబర్‌లో పూర్తికానుంది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com